# వైఎస్ఆర్-అన్నమయ్య

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

శుక్రవారం 26 జూలై 2024


## మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించిన ఎంపిడివో

పెద్దమండ్యం జూలై 25 ప్రభాతవార్త



మండలంలోని ఎన్‌వోపల్లె పంచాయితీలోని ఉర్దూజిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం ఎంపిడివో వెంకటరమణయ్య పరిశీలించారు. ఆహారంను రుచిచూసి పిల్లలకు నాణ్యమైన భోజనంను వండిపెట్టాలని తెలిపారు. మెనూ ప్రకారం భోజనాలు పెట్టాలన్నారు. ఆహారం రుచి పిల్లలను అడిగి తెలుసుకున్నారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాని సూచించారు. కలిచెర్ల సచివాలయంలో ఏర్పాటు చేసిన ఆధార్ అప్‌డేట్‌లను పరిశీలించారు. ఆధార్‌లోని లోపాలను సక్రమంగా పరిశీలించి సరిదిద్దాలని నిర్వాహకులకు సూచించారు. సచివాలయఉద్యోగులు విధులు సక్రమంగా సమయానికి వస్తున్నారా లేదా అని ఆరాతీశారు. ప్రజా సమస్యలకై వచ్చివారిని తిప్పుకోకుండా పనులను సకాలంచేసి సమస్యలను సత్వరమే పరిష్కరించి పంపాలన్నారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి జనార్ధన ఉన్నారు.

## అసెంబ్లీ పానెల్ స్పీకర్‌గా డాక్టర్ సుధ

బద్వేలు అర్బన్, జూలై 25, ప్రభాతవార్త :



అసెంబ్లీ ప్యానెల్ స్పీకర్‌గా బద్వేలు ఎమ్మెల్యే డాక్టర్ దాసరి సుధ ఎన్ని కయ్యారు. ఈ ఎన్నిక స్పీకర్ ఆయన్న పాత్రుడు ఆధ్వర్యంలో జరి గింది. ఉప ఎన్నికలలో ఒకసారి, మరియు 2024 ఎన్నికలలో మరోసారి బద్వేలు ఎమ్మెల్యేగా గెలిచిన సుధ గెలిచారు. ఆమెతో పాటు పొద్దుటూరుకు చెందిన వరద రాజులరెడ్డిని కూడా నియమిం చారు. బీజేపీ విప్‌గా ఆదినారాయణరెడ్డిని ఎంపిక చేశారు.

## అధికారులు భూప్రక్రియలో అప్రమత్తంగా ఉండాలి

### స్పెషల్ చీఫ్ సెక్రటరీ (రెవెన్యూ) సిసోడియా





మదనపల్లె, జులై 25 ప్రభాతవార్త :

భూ ప్రక్రియ విభాగానికి సంబందించి జిల్లా కలెక్టర్ల నుంచి కిందిస్థాయి రెవెన్యూ అధికారులు అందరూ అప్రమత్తంగా ఉండాలని స్పెషల్ చీఫ్ సెక్రటరీ(రెవెన్యూ)సిసోడియా తెలిపారు. గురువారం మదనపల్లె సబ్‌కలెక్టరేట్ కార్యాలయ సమావేశపు హాలులో చిత్తూరు, తిరుపతి, అన్నమయ్య జిల్లా కలెక్టర్లు, ఆయా జిల్లాల ఆర్డీఓలు, తహశీల్దార్లతో సమీక్ష సమావేశంలో సిఎస్ మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డికేటి, చుక్కల భూములు, 22-ఎ విభాగానికి సంబంధించిన భూప్రక్రియలో అధికారులు అందరూ జాగ్రత్త వహించాలన్నారు. ముఖ్యంగా కార్యాలయాల్లో దస్త్రాల భద్రత కూడా పాటించాలన్నారు. భూ విభాగానికి సంబంధించి బాధితులు ఎవరైనా ఫిర్యాదు చేస్తే తక్షణం స్పందించి ప్రభుత్వ నిబంధనల ప్రకారం బాధితులకు న్యాయం చేయాలన్నారు. 22-ఎ విభాగానికి సంబంధించి చాలా జాగ్రత్తలు వహించాలన్నారు. రెవెన్యూ అధికారులు తమ పరిధిలోని రికార్డుల ను పకడ్బందీగా నిర్వహించాలన్నారు. రెవెన్యూ అధికారులు తమ పరిధిలోని ప్రతి సబ్జెక్టుపై పూర్తి అవగాహన కలిగి ఉండాలన్నారు. ప్రజాస్వామ్యంలో రెవెన్యూ శాఖ అత్యంత కీలకమైందని ప్రతి ఉద్యోగి రికార్డుల నిర్వహణలో ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు. రాబోయే రోజుల్లో ఏ రకమైన అవకతవకలకు పాల్పడకుండా ప్రభుత్వ నియమ నిబంధనల ప్రకారం రికార్డులను భద్రపరచాలన్నారు. 20ఏళ్ళు పూర్తికాకముందే ఎక్కడ కూడా డి.పట్టా ఇవ్వరాదని ఇలాంటి కేసులు ఏమైనా ఉన్నట్లు అయితే సర్వే చేయించాలన్నారు. తహశీల్దార్ కార్యాలయంకు వచ్చే ప్రతి ధరఖాస్తు ఆన్‌లైన్ చేయించాలన్నారు. అన్నమయ్య జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి మాట్లాడుతూ ప్రతి రెవెన్యూ ఉద్యోగి అంశాలపై పూర్తి అవగాహన పొందాలన్నారు. గతంలో జరిగిన ఇనామ్ భూముల రిజిస్ట్రేషన్లు, 22-ఎ భూ సమస్యలు, 2020-23 సంవత్సరంలో జరిగిన పట్టా భూముల వివరాలు, వ్యవసాయ భూములు వ్యవసాయేతర భూములుగా కన్వర్షన్ చేయుట, చుక్కల భూముల సమస్యలు తదితర అంశాలపై ఆర్డీఓలతో చర్చించారు. ఈకార్యక్రమంలో చిత్తూరుజిల్లా కలెక్టర్ సుమిత్‌కుమార్, తిరుపతి జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్, ఆర్డీఓలు పాల్గొన్నారు.

## బద్వేలులో 800 ఎకరాలు భూకబ్జా?






- టీడీపీ ప్రభుత్వంలో నిజాలు నిగ్గుతేల్చాలి
- మ్యూటేషన్ విషయంలో రెవెన్యూ అధికారుల పాత్ర
- ఉన్నతాధికారులు కబ్జాలపై దృష్టిపెట్టేనా..?
- రితేష్‌రెడ్డి కబ్జాలు వెలుగుతీసేనా?

బద్వేలు, జూలై 25 (ప్రభాతవార్త) : బద్వేలు నియోజకవర్గంలో ఏడు మండలాలలో 800 ఎకరాలు భూ కబ్జాలు జరిగినట్లు స్పష్టంగా గతంలో ఉన్న రెవెన్యూ డివిజన్ అధికారి వీటిపై పూర్తిసమాచారాన్ని సేకరించి ఎలాంటి చర్యలు తీసుకోకుండా మౌనం వహించారు. కేవలం వైసీపీకి చెందిన నాయకులే ఈ కబ్జాలకు పాల్పడినట్లు వరుస కథనాలు వెలువడడంతో మొదటగా ఆ అధికారి చర్యలు తీసుకోవాలని ప్రయత్నం చేసినప్పటికీ వైసీపీ నుంచి వచ్చిన ఒత్తిడి వలన వెనకడుగు వేశారు. అదే సమయంలో బద్వేలులో ఉప ఎన్నిక జరిగిన నేపథ్యంలో భూ కబ్జాలపై మంత్రులకు స్థానికంగా ఉండే కొంతమంది నాయకులు ఈ సమాచారాన్ని ఇవ్వడంతో జగన్ దృష్టికి తీసుకెళ్లారు. అదే సమయంలో టీడీపీ ప్రచారంలో ఉన్న యువనేత రితేష్‌రెడ్డి, నారాలోకేష్‌లు ఇరువురు కలిసి బద్వేలులో జరిగిన భూ కబ్జాలపై వెలికితీసి అలాంటివారిపై చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఒక అడుగు ముందుకేసి యువనేత రితేష్‌రెడ్డి భూ కబ్జాలపై సిట్ వేసి భూములన్ని వెనక్కు తీసుకుంటానని ప్రజలకు మాట ఇచ్చారు. టీడీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు నెలలు అవుతుంది. వీటిపైన బద్వేలు టీడీపీ నాయకులు ఎలాంటి చర్యలు తీసుకుంటారని ప్రజలు ఎదురుచూస్తున్నారు. పోరుమామిళ్ళ, కాశినాయన, కలసపాడు, బి.కోడూరు మండలాలోని 800 ఎకరాలు ప్రభుత్వ భూములన్ని అన్యా క్రాంతమయ్యాయని వీటిపైన ఖచ్చితంగా చర్యలు తీసుకోవాలని ఆనాడు రితేష్‌రెడ్డి తెలిపారు. బద్వేలు, గోపవరం, అట్లూరు మండలాలలో కూడా ప్రభుత్వ స్థలాలను కబ్జా చేశారని తెలిపారు. 800 ఎకరాలు ప్రభుత్వ భూములు కబ్జా అయిన విషయం ప్రతి అధికారికి తెలుసు. ఉప ఎన్నిక సమయంలో వైసీపీకి చెడ్డపేరు వచ్చేందుకు భూ కబ్జాలే కారణమని అనేకమంది నాయకులు మంత్రులకు ఫిర్యాదుచేసిన సంఘటనలు ఉన్నాయి. దీని ఆధారంగా బద్వేలులో కబ్జాలు అధికమయ్యాయని అప్పటి రెవెన్యూ డివిజన్ అధికారికి పూర్తి హక్కులు ఇస్తూ వీటిపై సమగ్ర విచారణ చేసి కఠినమైన చర్యలు తీసుకునేలా ఉండాలని ఆదేశాలు జారీ చేశారు. మొదట్లో ఆ అధికారి ప్రయత్నం చేసినప్పటికీ చివరకు ఏమి చేయకుండా బద్వేలులో జరిగిన కబ్జాలపై కేసులు పెట్టి తూతూ మంత్రంగా 800 ఎకరాలను గాలికొదిలేశారు. దీనికితోడు అప్పట్లో వీఆర్‌వోలు, ఆర్‌ఐలు, తహశీల్దార్లు మ్యూటేషన్ల పేరుతో ఇనాం బూములను కొంతమందికి కట్టబెట్టడమే కాకుండా ప్రభుత్వ భూములు కూడా వారికి కట్టబెట్టినట్లు సమాచారం. ఆర్‌డీవో భయంతో కొంమతంది రెవెన్యూ అధికారులు వెనకడుగు వేసినప్పటికీ నియోజకవర్గంలోని 7 మండలాలలో అనేక ప్రాంతాలలో మ్యూటేషన్ల ద్వారా భూములను కట్టబెట్టారు. కొత్తగా బాధ్యతలు చేపట్టిన కలెక్టర్ ఈ భూ కబ్జాలపై దృష్టిపెడతారో లేక అలాగే వదిలేస్తారా అనేది ప్రశ్నార్ధకంగా మారింది. ఈ మధ్యకాలంలో బి.కోడూరులో రెవెన్యూ అధికారులు పాల్పడిన వ్యవహారంపై కలెక్టర్ సీరియస్‌గా తీసుకుని వారిని సస్పెండ్ చేయడంపై మిగిలిన రెవెన్యూ అధికారుల గుండెల్లో రైలు పరిగెడుతున్నాయి. అలాగే భూ కబ్జాలకు పాల్పడుతున్న రెవెన్యూ అధికారులపై చర్యలు తీసుకుంటారా సమగ్ర విచారణ జరిపితే ఏ అధికారులు ఏమి చేశారో బయటకు రాకుండా పోతాయా అనేది తెలుగుదేశం నాయకులు అంటున్నారు. అయితే యువనేత రితేష్‌రెడ్డి చెప్పిన ప్రకారం బద్వేలు భూ కబ్జాలపై ఎలాంటి చర్యలు తీసుకుంటారో లేక అధికారులపై ఒత్తిడి తెస్తారా, లేక మనకెందుకులే అని వదిలేస్తారా అనేది వేచి చూడాలి.

## సైబర్ నేరాల కట్టడికి అవగాహన కార్యక్రమాలు చేపట్టాలి

### - సమీక్షా సమావేశంలో జిల్లా ఎస్పీ వి.హర్షవర్ధన్‌రాజు దిశా నిర్దేశం



కడప క్రైం, జులై 25, ప్రభాతవార్త

సైబర్ నేరాల కట్టడికి ప్రజల్లో అవగాహన కల్పించేందుకు వీలుగా విస్తృతంగా కార్యక్రమాలు చేపట్టాలని జిల్లా ఎస్పీ వి.హర్షవర్ధన్‌రాజు ఆదేశించారు. గురువారం సాయంత్రం జిల్లా ఎస్పీ క్యాంప్ కార్యాలయం కాన్ఫరెన్స్ హాలులో ఐటీ కోర్ టీం, సైబర్ క్రైం, సోషల్ మీడియా, టెక్నికల్ ఎనాలసిస్ వింగ్ విభాగాల పనితీరుపై పోలీసు అధికారులు, సిబ్బందితో సమీక్ష నిర్వహించారు. జిల్లాలో సైబర్ నేరాలకు సంబం ధించిన కేసుల పురోగతి అడిగి తెలుసుకున్నారు. ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్‌కి సిఫార్సు చేసిన సైబర్ నేరాల గురించి ఆరా తీశారు. సీఈఐఆర్ ద్వారా పోగొట్టుకున్న మొబైల్ ఫోన్లను ఇప్పటి వరకు ఎన్ని రికవరీ అయ్యాయో అడిగి తెలుసుకున్నారు. విధి నిర్వహణలో ఎలాంటి సమస్య వచ్చినా తన దృష్టికి తీసుకురావాలని పరిశీలించి పరిష్కరిస్తానని భరోసా ఇచ్చారు. సమావేశంలో స్పెషల్ బ్రాంచ్ డీఎస్పీ సుధాకర్, ఎస్‌బీ ఇన్‌స్పెక్టర్ వెంకటకుమార్, సైబర్ క్రైం ఇన్‌స్పెక్టర్లు శ్రీధర్ నాయుడు, మధుమల్లేశ్వరరెడ్డి, డీసీఆర్‌బీ ఇన్‌స్పెక్టర్ సయ్యద్ హాసం, ఐటీకోర్ టీం, సైబర్ క్రైం, టెక్నికల్ ఎనాలసిస్ వింగ్, సోషల్ మీడియా విభాగాల సిబ్బంది పాల్గొన్నారు.

## కార్గిల్ దివాస్ విజయోత్సవ దినోత్సవ ర్యాలీ

కడప కార్పొరేషన్, జులై 25, ప్రభాతవార్త




1999లో జరిగిన యుద్ధంలో శత్రుదేశమైన పాకిస్తాన్‌పై భారతదేశం ఘన విజయం సాధించింది. కార్గిల్‌లో జరిగిన యుద్ధంలో భారత జవాన్లు వీరమరణం పొందారని భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షుడు వంగల శశిభూషణ్‌రెడ్డి, రాష్ట్ర నాయకులు బాలకృష్ణ యాదవ్‌లు పేర్కొన్నారు. బీజేపీ యువ మోర్చ జిల్లా జిల్లా అధ్యక్షులు బొమ్మన విజయ్ ఆధ్వర్యంలో గురువారం కడప పట్టణం అంబేద్కర్ విగ్రహం వద్ద నుంచి కోటిరెడ్డి కూడలి వరకు కాగడాలు, కొవ్వొత్తులతో ర్యాలీ ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బీజేపీ జిల్లా అధ్యక్షులు శశిభూషణ్‌రెడ్డి, సింగారెడ్డి రామచంద్రారెడ్డి, బీరం విద్యా సంస్థ ఛైర్మన్ బీజేపీ నాయకులు బీరం సఉబ్బారెడ్డి, బీజేపీ నాయకులు బాలకృష్ణ యాదవ్, సుబ్బారెడ్డి పాల్గొన్నారు. అనంతరం వారు కార్గిల్ యుద్ధంలో మరణించిన వీర జవాన్ల కు అంజలి ఘటించారు. కార్గిల్ యుద్ధం జరిగి 25 సంవత్సరాలు గడిచిం దని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు బత్తల పవన్ కుమార్, వెంకట సుబ్బారెడ్డి, అమర్‌నాథ్‌రెడ్డి, శాలివాహన, రంగప్రసాద్, మునగా సతీష్, లక్ష్మణరావు, కృష్ణారెడ్డి, ఓబులేసు, సురేంద్ర, అభిమానులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## సూపర్‌సిక్స్ పథకాల అమలు ఎప్పుడు?

### ఏపీసీసీ మీడియా ఛైర్మన్ డాక్టర్ ఎన్.తులసిరెడ్డి డిమాండ్

వేంపల్లె, జులై 25, ప్రభాతవార్త



టీడీపీ కూటమి ప్రభుత్వం అధికారం లోకి వచ్చి 43రోజులైందని, సూపర్‌సిక్స్ పథకాలను ఎప్పటి నుండి అమలు చేస్తారో ప్రజలకు సమాధానం చెప్పాలని ఏపీసీసీ మీడియా ఛైర్మన్ డాక్టర్ ఎన్.తులసిరెడ్డి డిమాండ్ చేశారు. గురువారం వేంపల్లెలో ఆయన విలేకర్లతో మాట్లాడారు. కేవలం సామాజిక పింఛన్ల పథకాన్ని మాత్రమే ప్రభుత్వం అమలు చేసిందన్నారు. మిగిలిన పథకాలను ఎప్పుడు అమలు చేస్తారని ఆయన ప్రశ్నించారు. ప్రతి విద్యార్థికి రూ.15వేలు అని మేనిఫెస్టోలో చెప్పారని, జులై 9న విడుదల చేసిన జీవో 29మేరకు విద్యార్థికి బదులు తల్లికి అని పేర్కొన్నట్లు తులసిరెడ్డి వెల్లడించారు. దీనిపై విమర్శలు రావడంతో స్పందించిన ప్రభుత్వం పొరపాటు జరిగిందని, ప్రతి విద్యార్థికి అమలు చేస్తామని తెలిపారు. తల్లికి వందనం పథకం వచ్చే ఏడాది నుండి అమలు చేస్తామని మోసం చేసిందని ఆయన మండిపడ్డారు.

## భూ అర్జీదారులకు న్యాయం చేస్తాం

### ప్రభుత్వ చీఫ్ సెక్రటరీ సిసోడియా

మదనపల్లె, జులై 25 ప్రభాతవార్త :



భూ సమస్యలకు సంబంధించి అర్జీపెట్టుకొన్న బాధితులందరికి న్యాయం చేస్తామంటూ ప్రభుత్వ చీఫ్ సెక్రటరీ సిసోడియా తెలిపారు. గురువారం సాయంత్రం మదనపల్లె సబ్‌కలెక్టరేట్ కార్యాలయంలో భూ సమస్యలకు సంబంధించి అర్జీదారుల నుంచి ఆయన అర్జీలను స్వీకరించారు. మదనపల్లె రెవెన్యూ డివిజన్ పరిధిలోని 11మండలాల నుంచి సుమారు 500మందికిపైగా భూసమస్యలపై అర్జీదారులు సిఎస్‌కు విన్నవించుకొన్నారు. ఎక్కువగా డికేటి, చుక్కల భూములు, 22-ఎ విభాగానికి సంబంధించి ప్రజలు ఎక్కువగా అర్జీలు విన్నవించుకొన్నారు. భూ ఆక్రమణలకు సంబంధించి కూడా అర్జీలు ఇచ్చారు. న్యాయం జరుగుతుందన్న నమ్మకంతోనే ప్రభుత్వ చీఫ్ సెక్రటరీకి అర్జీలు ఇచ్చామంటూ బాధితులు తెలిపారు. సాయంత్రం 4గంటల నుంచి సబ్‌కలెక్టరేట్ కార్యాలయంలో భారులు తీరి అర్జీలు విన్నవించుకొన్నారు. ఈ సందర్భంగా సిఎస్ అర్జీదారులనుద్దేశించి భూ సమస్యలకు సంబంధించి ఆధారాలతో కూడిన అర్జీలు విన్నవిస్తే పరిశీలించి బాధితులకు న్యాయం జరిగేలా చూస్తామన్నారు. గడువులోపు సమస్య పరిష్కారానికికూడా చర్యలు తీసుకొంటామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి, సబ్‌కలెక్టర్ మేఘ స్వరూప్, తహశీల్దార్ రమాదేవిలు పాల్గొన్నారు.

## ఆరోగ్య వైద్య పరీక్షా కేంద్రం(ల్యాబ్)త్వరలో ప్రారంభం

### స్థలం పరిశీలిస్తున్న డిఎంహెచ్ ఓ కొండయ్య



నందలూరు, జులై 25, ప్రభాతవార్త:

నందలూరు మండలం కేంద్రములో ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి అనుసంధానంగా కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేసే వైద్య పరీక్ష కేంద్రం (ల్యాబోరిటరీస్)ను జిల్లా ఆరోగ్య మెడికల్ అధికారి కొండయ్య, రోడ్లు మరియు భవనాల శాఖ ఈ.ఈ. సహదేవ రెడ్డి, ఎ.ఇ.ఇ కుమార్ బాబు మండల మెడికల్ అధికారి శరత్ కమల్ ఆధ్వర్యంలో స్థలం పరిశీలించారు. ఈ సందర్భంగా డిఎంహెచ్‌ఓ కొండయ్య మాట్లాడుతూ ఉమ్మడి కడప జిల్లా పరిధిలో 8 వైద్య పరీక్షా కేంద్రాలు అనుమతులు వచ్చాయి అని, 7 కేంద్రాలు పూర్తయ్యాయని అన్నారు. ఈ వైద్య ఆరోగ్య పరిక్షా కేంద్రాలలో సుమారు 108 పరీక్షలు ఉచితంగా నిర్వహించడం జరిగిందనీ, ఇది పేద ప్రజలకు మంచి ఉపయోగకరంగా ఉంటాయన్నారు. నందలూరు మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రస్తుతం 40 రకాల వైద్య పరీక్షలు చేస్తున్నాము అని ఈ ప్రాజెక్టు 20 మండలాలకు గాను నందలూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఎంపికైందని ఆయన అన్నారు. ప్రస్తుతం మండల రెవెన్యూ అధికారులను స్థలం కేటాయించామని కోరామని అది అయిన అన్నారు. ఇది పూర్తి అయిన తర్వాత ప్రజలు దూర ప్రాంతాలకు వెళ్లే అవసరం తీరిపోతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సోమిశెట్టి ప్రభాకర్, నందలూరు సర్పంచ్ మోడపోతుల రాము, వీఆర్వో చంద్రశేఖర్ రాజు, విలేజ్ సర్వేర్లు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## దేవాదాయశాఖ మంత్రిని కలిసిన టీడీపీ నాయకులు



పోరుమామిళ్ల, జూలై 25 ప్రభాతవార్త :

ఆంధ్రప్రదేశ్ దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డిని గురువారం బద్వేలు నియోజకవర్గ టీడీపీ సమన్వయకర్త రితేష్‌రెడ్డితో కలిసి పోరుమామిళ్ల మండల కమ్మ వారిపల్లె టీడీపీ నాయకులు మర్యాద పూర్వకంగా కలిసి ఆయనకు పుష్ప గుచ్ఛం అందించారు. మండలంలో దేవాలయాల అభివృద్ధికి కృషిచేయాలని కోరానట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బద్వేలు మాజీ మార్కెట్ యార్డు ఛైర్మన్, టీడీపీ సీనియర్ నాయ కులు నడిపి వెంకట సుబ్బయ్య, మాజీ టీడీపీ మండల పార్టీ అధ్యక్షులు చిన్న వెంకటసుబ్బయ్య, శ్రీధర్,

# 'సుందరకాండ' పోస్టర్ రిలీజ్

హీరో నారా రోహిత్ ప్రస్తుతం వెంకటేష్ నిమ్మలపూడి దర్శకత్వంలో తన ల్యాండ్‌మార్క్ 20వ చిత్రం 'సుందరకాండ' షూటింగ్‌లో బిజీగా ఉన్నారు. సందీప్ పిక్చర్ ప్యాలెస్ (ఎస్‌పిపి) బ్యానర్‌పై సంతోష్ చిన్నపోళ్ల, గౌతమ్ రెడ్డి, రాకేష్ మహంకాళి ఈ ఫన్ ఫిల్డ్ రోమ్-కామ్‌ను నిర్మిస్తున్నారు. నారా రోహిత్‌కి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలుపుతూ మేకర్‌నస స్పెషల్ పోస్టర్‌ను విడుదల చేశారు. పోస్టర్‌లో నారా రోహిత్ ఇన్నోసెంట్ లుక్స్‌లో కూల్ డ్రెస్‌లో క్లాసీ, ఛార్మింగ్‌గా కనిపించారు. బ్యాక్ గ్రౌండ్ చాలా బ్యూటీఫుల్‌గా కనిపిస్తోంది. "నో టూ లవ్ స్టోరీస్ ఆర్ ది సేమ్" అని



పోస్టర్‌పై ఉంది. సుందరకాండలో ప్రేమకథ చాలా కొత్తగా ఉంటుంది. పోస్టర్‌ద్వారా రివిల్ చేసి నట్లుగా ఈ చిత్రం టీజర్‌ను త్వరలో విడుదల చేయనున్నారు. నారా రోహిత్ సరసన విర్తి వాఘని హీరోయిన్‌గా నటిస్తుండగా, శ్రీ దేవి విజయ్ కుమార్, నరేష్ విజయ కృష్ణ, వాసుకి ఆనంద్ కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఈ చిత్రానికి టాప్ టెక్నిషియన్స్ పనిచేస్తున్నారు. ప్రదీప్ ఎమ్ వర్మ సినిమాటోగ్రఫీ అందించగా, లియోన్ జేమ్స్ సంగీతం అందిస్తున్నారు. సందీప్ ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్ కాగా, రాజేష్ పెంటకోట ఆర్ట్‌డైరెక్టర్. తారాగణం: రోహిత్ నారా, విర్తి వాఘవి, శ్రీ దేవి విజయ్ కుమార్, నరేష్ విజయ్ కృష్ణ, వాసుకి ఆనంద్, కమెడియన్ సత్య, అజయ్, విటివి గణేష్, అభినవ్ గోమఠం, విశ్వంత్, రూపా లక్ష్మి, సునైనా, రఘు బాబు. సాంకేతిక సిబ్బంది: రచన, దర్శకత్వం: వెంకటేష్ నిమ్మలపూడి, నిర్మాతలు: సంతోష్ చిన్నపొల్ల, గౌతమ్ రెడ్డి, రాకేష్ మహంకాళి, బ్యానర్: సందీప్ పిక్చర్ ప్యాలెస్, సంగీత దర్శకుడు: లియోన్ జేమ్స్, ఎడిటర్: రోహన్ చిల్లాలే, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్: సందీప్.

# 'జ్యువెల్ థీఫ్' టీజర్, ఆడియో లాంచ్

తెలుగుతెరపైకి మరో సస్పెన్స్ థ్రిల్లర్ రాబోతోంది. కృష్ణసాయి, మీనాక్షి జైస్వాల్ జంటగా నటిస్తున్న 'జ్యువెల్ థీఫ్' సినిమా టీజర్, ఆడియో లాంచ్ కార్యక్రమం ఘనంగా జరిగింది. శ్రీ విష్ణు గ్లోబల్ మీడియా బ్యానర్‌పై, పిఎస్ నారాయణ దర్శకత్వంలో, ప్రొడ్యూసర్ మల్లెల ప్రభాకర్ నిర్మిస్తున్న ఈ చిత్రంలో కృష్ణ సాయితో పాటు సీనియర్ నటీనటులు ప్రేమ, అజయ్, 30 ఇయర్స్ పృథ్వి, శివారెడ్డి, శ్రావణి, శ్వేతరెడ్డి తదితరులు నటించారు. హైదరాబాద్ ప్రసాద్ ల్యాబ్‌లో జరిగిన జ్యువెల్ థీఫ్‌సినిమా టీజర్, ఆడియో లాంచ్ వేడుకలో చీఫ్ గెస్టుగా సెంట్రల్ రిజర్వ్ పోలీస్ ఫోర్స్ డిఐజి అనిల్ మింజ్, మరో చీఫ్ గెస్టు ఏపీ, తెలంగాణ ఇన్ కమ్ టాక్స్ కమీషనర్ ఐఆర్‌ఎస్ ఆఫీసర్ జీవన్ లాల్ లవిదియ, మరో గెస్టు నటీ ఎస్తర్ పాల్గొని చిత్ర టీజర్‌తో పాటు పాటలను విడుదల చేశారు. ఈ సందర్భంగా నటి ఎస్తార్ మాట్లాడుతూ, హీరో కృష్ణసాయి నిజ జీవితంలోనూ రియల్ హీరో. ఎన్నో సేవ కార్యక్రమాలుచేస్తున్నారు. ఇలాంటి వారు అరుదుగా ఉంటారు. హీరో కృష్ణ సాయి మాట్లాడుతూ, నేను సూపర్ స్టార్ కృష్ణ అభిమానిని. ఆయన స్ఫూర్తితో సినిమాల్లోకి వచ్చాను. 'జ్యువెల్ థీఫ్' ఓ సస్పెన్స్ థ్రిల్లర్. 30 ఇయర్స్ పృథ్వి మాట్లాడుతూ, నేను అలాగే కృష్ణసాయి సూపర్ స్టార్ కృష్ణ అభిమానులం. సమాజం కోసం కృష్ణసాయి ఇంటర్నేషనల్ ఛారిటబుల్ ట్రస్ట్ ద్వారా కృష్ణసాయి ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తున్నారు అన్నారు. డైరెక్టర్ పిఎస్ నారాయణ మాట్లాడుతూ, నా మీద నమ్మకంతో తనతో సినిమా చేయమని కృష్ణసాయి వచ్చారు. ఆయనకు తగ్గ కథను పది రోజుల్లోనే పూర్తి చేశాను అన్నారు. నటుడు మిమిక్రి శివారెడ్డి మాట్లాడుతూ, ఈ సినిమాలో నాకు పూర్తి స్థాయి క్యారెక్టర్ ఇచ్చారు. దర్శకుడు మా అందరితో ఎంతో ఫ్రెండ్లీగా ఉండి సినిమా అద్భుతంగా పూర్తి చేశారు అన్నారు. హీరోయిన్ మీనాక్షి జైస్వాల్ మాట్లాడుతూ, ఈ సినిమాలో నాది ఛాలెంజింగ్ రోల్. నాకు ఈ సినిమాలో అవకాశం ఇచ్చినందుకు కృతజ్ఞతలు. నటి ప్రేమ మాట్లాడుతూ,



నాకు ఈ సినిమాలో మంచి క్యారెక్టర్ ఇచ్చారు. ఈ సస్పెన్స్ థ్రిల్లర్ అందరిని ఆకట్టుకుంటుందన్న నమ్మకం ఉంది. నటుడు ఆనంద చక్రపాణి మాట్లాడుతూ, నాకు ఇప్పటివరకు చేయని అద్భుతమైన క్యారెక్టర్‌ను దర్శకుడు ఇచ్చారు అన్నారు. జీవన్ లాల్ మాట్లాడుతూ, చక్కని సబ్జెక్టు. కంప్రమైస్ కాకుండా క్వాలిటీతో సినిమాను పూర్తి చేయడం అభినందనీయం అన్నారు.



# 'ధూం ధాం' లిరికల్ సాంగ్

చేతన్‌కృష్ణ, హెబ్బాపటేల్ హీరోహీరోయిన్లుగా నటిస్తున్న సినిమా 'ధూంధాం'.సాయికుమార్, వెన్నెలకిషోర్, పృథ్వీరాజ్, గోపరాజురమణ ఇతర కీలకపాత్రలు పోషిస్తున్నారు. ఈచిత్రాన్ని ఫ్రూడే ఫ్రేమ్‌వర్క్స్ బ్యానర్‌పై ఎంఎస్ రామ్‌కుమార్ నిర్మిస్తున్నారు. 'ధూం ధాం 'సినిమాను లవ్, ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌గా దర్శకుడు సాయికిషోర్ మచ్చా రూపొందిస్తున్నారు. గోపీమోహన్ స్టోరీ స్క్రీన్ ప్లే అందిస్తున్నారు. ఈసినిమా త్వరలో గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు రెడీ అవుతోంది. 'ధూం ధాం' సినిమా మ్యూజికల్ ప్రమోషన్స్ సక్సెస్ ఫుల్‌గా సాగుతున్నాయి. ఇప్పటికే ఈ సినిమా నుంచి రిలీజ్ చేసిన 'మల్లెపూల టాక్సీ', 'మాయ సుందరి..' పాటలు పాట ఛాట్ బస్టర్స్ అయ్యాయి. థర్డ్ సింగిల్ 'టమాలో బుగ్గల పిల్ల..' లిరికల్ సాంగ్ విడుదల చేశారు. ఈ పాటకు సరస్వతీ పుత్ర రామజోగయ్యశాస్త్రి లిరిక్స్ అందించగా, గోపీసుందర్ బ్యూటిఫుల్‌గా కంపోజ్‌చేశారు.

# 'రాయన్' అందరినీ సర్‌ప్రైజ్ చేస్తుంది

నేషనల్ అవార్డ్ విన్నింగ్ సూపర్‌స్టార్ ధనుష్ యాక్టర్‌గా తన 50 మైల్‌స్టోన్ మూవీ 'రాయన్'కి దర్శకత్వం వహిస్తున్నారు. సన్‌పిక్చర్స్ నిర్మిస్తున్నారు. ఈ చిత్రంలో సందీప్‌కిషన్, కాళిదాస్‌జయరామ్ ఇతర రోల్స్‌లో నటిస్తున్నారు. ఇప్పటికే ఈ సినిమా ప్రమోషన్ కంటెంట్ హ్యూజ్ బజ్ క్రియేట్ చేశాయి. జులై26న రాయన్ ప్రపంచ వ్యాప్తంగా విడుదల కానుంది. ఏషియన్ సురేష్ ఎంటర్‌టైన్‌మెంట్ ఎల్‌ఎల్‌పి తెలుగు వెర్షన్‌ను గ్రాండ్‌గా విడుదల చేయనుంది. ఈ నేపథ్యంలో హీరో సందీప్‌కిషన్ విలేకరుల సమావేశంలో సినిమా విశేషాలను పంచుకున్నారు.

**ఇప్పటికే మీరు కొన్ని తమిళ సినిమాలు చేశారు కదా.. కానీ రాయన్ గురించి చాలా ప్రత్యేకంగా చెబుతున్నారు. కారణం?** తమిళ్‌లో నాకు నచ్చినకథలు, ఇంట్రస్టింగ్ ఫిల్మ్‌మేకర్స్‌తో పనిచేశారు. ధనుష్ అన్నతోకెప్టన్ మిల్లర్, ఇప్పుడు రాయన్ బిగ్గర్ సెటప్ వున్న కాంబో ఫిలిమ్స్. ఇందులో నా కాంట్రిబ్యూషన్ చాలాగ్రేట్‌గా వుంటుంది. **ఇలాంటి క్యారెక్టర్ చాలా రేర్. ఇది నా కెరీర్‌లో గుర్తుండిపోయే క్యారెక్టర్, పెర్ఫార్మెన్స్‌గా నిలుస్తుంది.**

**ఇందులో మీ పాత్ర ఏమిటి?**

నా క్యారెక్టర్‌కి వున్నవెయిటేజీ గురించి చెప్పాలంటే - ధనుష్ అన్న తన కోసం రాసుకున్న క్యారెక్టర్‌ని నాకు ఇచ్చారు. క్యారెక్టర్ ఎంటర్‌టైనింగ్ వుంటుంది. **ట్రైలర్ చూస్తే అంతా ఫ్యామిలీలా వుంది. కథ ఎలా వుంటుంది?** కథ గురించి ఇప్పుడు ఏమాత్రం చెప్పకూడదదండీ. ఇన్ఫాక్ట్.. ధనుష్ పెద్దన్న, నేను రెండోవాడిని, మూడోవాడు కళిదాస్, ఒక చెల్లి, ఇదే ఫ్యామిలీ. ఈ ఫ్యామిలీ గురించి కథ, స్క్రీన్ ప్లే పరంగా చాలా కొత్తగా వుంటుంది, ప్రతి క్యారెక్టర్‌కి ఐటెంటిటీ వుంటుంది.

**రాయన్ షూటింగ్ ఎక్స్‌పీరియన్స్ ఎలా అనిపించింది?**

**ధనుష్ డైరెక్షన్‌లో యాక్ట్ చేయడం ఎలా ఫీలయ్యారు?**

తీయడానికి చాలా ఫిల్మ్ ఇది.తొంభైరోజులు షూటింగ్, నేను 75 రోజులు చేశాం. నాకొక టఫ్ షూటింగ్ ఎక్స్‌పీరియన్స్. ఇది చాలా కొత్త ఎక్స్‌పీరియన్స్, ధనుష్ అన్న కూడా డైరెక్టర్‌గా వెరీ టఫ్. రాయన్ డిఫరెంట్ ఎక్స్‌పీరియన్స్ ఇచ్చింది. ధనుష్ నుంచి ఎన్నోవిషయాలు నేర్చుకున్నాను.



హీరో సందీప్‌కిషన్

**రాయన్ టైటిల్ పెట్టడానికి కారణం?**

ఇందులో మాఇంటి పేరు రాయన్. తెలుగు సౌండింగ్ ఉండేలా ఏదైనా టైటిల్ వుంటే బావుంటుందని ధనుష్‌ని అడిగాను. ఇది నార్త్ మద్రాస్‌లో జరిగే అంథంటిక్ స్టోరీ. అంథం సిటీ మారిస్తే మ్యాచ్ చేయలేం. నార్త్ మద్రాస్‌లో జరిగిన తెలుగు డబ్బింగ్‌లో చూడడమే బావుంటుందని అన్నారు. సినిమా చాలా సర్‌ప్రైజింగ్‌గా వుంటుంది. **పీట్ హెయిన్స్ మాస్టర్‌తో మీ వర్కింగ్ ఎక్స్‌పీరియన్స్?** నా సినిమాలో ఫైట్స్ చేయడానికి ఇష్టపడతాను. ప్రతి ఫైట్‌కి స్టోరీ వుంటుంది. పీటర్‌మాస్టర్ అద్భుతంగా చేశారు.

**రెహ్మాన్‌తో పనిచేసే అవకాశం రావడం ఎలా అనిపించింది?**

చాలా ఆనందంగా వుంది. నాకు చాలా మంచి సాంగ్ ఇచ్చారు. సినిమా రిలీజ్ తర్వాత ఆడియన్స్‌కి ఫేవరేట్ సాంగ్ అవుతుంది.

**మీరు కీ రోల్స్‌లో తమిళ్‌లో మరిన్ని సినిమా చేసే అవకాశం ఉందా?** లేదండీ. ఇది కూడా చేసే వాడిని కాదు దనుష్ అన్న డైరెక్షన్, యాభైవ సినిమా. **సన్ పిక్చర్స్ మేకర్స్ గురించి?** సన్‌పిక్చర్స్ గ్రేట్‌ఫిల్మ్ ప్రొడ్యూసర్స్. వారితో కలిసి పని చేయడం మంచి ఎక్స్‌పీరియన్స్.



ఆషికా రంగనాథ్ నయా లుక్

# 'డబుల్ ఇస్మార్ట్' డబ్బింగ్ కంప్లీట్

ఉస్తాద్ రామ్‌పోతినేని, డాషింగ్ డైరెక్టర్ పూరి జగన్నాథ్ బ్లాక్ బస్టర్ కాంబినేషన్ మోస్ట్ ఎవైటెడ్ పాన్ ఇండియా మూవీ డబుల్ ఇస్మార్ట్‌లో బాలీవుడ్ స్టార్ సంజయ్ దత్ ఫస్ట్ టైం తెలుగులో ఫుల్ లెంత్ రోల్ పోషిస్తున్నారు. సంజయ్ దత్ తన వాయిస్‌ని అందించడం ద్వారా అతని క్యారెక్టర్, మూవీకి పవర్ ఇచ్చారు. సంజయ్‌దత్ తన పాత్రకు హిందీ డబ్బింగ్ చెప్పారు.పోస్ట్ ప్రొడక్షన్ వర్క్స్ పూర్తి కావస్తుండగా, ప్రమోషనల్ యాక్టివిటీస్ కూడా శరవేగంగా జరుగుతున్నాయి. ముఖ్యంగా మాస్ నుంచి వచ్చిన అద్భుతమైన రెస్పాన్స్‌తో రెండు పాటలు, టీజర్ భారీఅంచనాలు నెలకొల్పాయి. ఈ సినిమాలో మాస్, యాక్షన్, డ్రామా, ఎంటర్‌టైన్‌మెంట్ డబుల్ డోస్ ఉంటుంది. పూరి కనెక్ట్స్



బ్యానర్‌పై జగన్నాధ్, ఛార్మి కౌర్ నిర్మిస్తున్న ఈ సినిమాలో రామ్ సరసన కావ్య థాపర్ హీరోయిన్‌గా నటించింది. ఈ చిత్రానికి మణిశర్మ సంగీతం అందించారు.

# ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ 'పురుషోత్తముడు'

రాజ్ తరుణ్ హీరోగా నటిస్తున్న కొత్త సినిమా 'పురుషోత్తముడు'. ఈ చిత్రాన్ని శ్రీ శ్రీదేవి ప్రొడక్షన్స్ బ్యానర్‌పై డా. రమేష్ తేజావత్, ప్రకాష్‌తేజావత్ ప్రతిష్మాత్మకంగా భారీ బడ్జెట్‌తో నిర్మిస్తున్నారు. ఈ చిత్రంతో హాసిని సుధీర్ హీరోయిన్‌గా పరిచయమవుతున్నారు. 'అకతాయి', 'హమ్‌తుమ్' చిత్రాలతో ప్రతిభావంతమైన దర్శకుడిగా పేరు తెచ్చుకున్న రామ్‌భీమన 'పురుషోత్తముడు' సినిమాను రూపొందిస్తున్నారు. ప్రకాష్‌రాజ్, మురళిశర్మ, రమ్యకృష్ణ, బ్రహ్మానందం, ముకేష్‌ఖన్నా వంటి స్టార్ కాస్టింగ్‌తో రూపొందిన ఈ సినిమా ఈ నెల 26వ తేదీన ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు రాబోతోంది. ఈ రోజు జరిగిన ప్రెస్ మీట్‌లో 'పురుషోత్తముడు' చిత్ర విశేషాలు తెలిపారు దర్శకుడు రామ్ భీమన, నిర్మాత డా. రమేష్‌తేజావత్. దర్శకుడు రామ్‌భీమన మాట్లాడుతూ, నేను గతంలో రెండు సినిమాలు ఆకతాయి, హమ్‌తుమ్ రూపొందించాను. హమ్‌తుమ్ సినిమా పెట్టిన పెట్టుబడికి నిర్మాతకు లాభాలు తీసుకొచ్చింది. ఆకతాయ్ సినిమాలో నిర్మాత అబ్బాయి హీరోవాళ్లు ఎక్కువ ఖర్చు పెట్టి చేశారు. అలా రెండు సినిమాలు చేశాక ఆరేళ్ల గ్యాప్ తర్వాత 'పురుషోత్తముడు' మూవీ రూపొందించాను. డా. రమేష్ తేజావత్, ప్రకాష్ తేజావత్‌లాంటి మంచి ప్రొడ్యూసర్స్ నాకు దొరకడం సంతోషంగా ఉంది. వాళ్ల క్వాలిటీ కోసం చాలా ఆలోచించి మూవీ నిర్మించారు. 'పురుషోత్తముడు' సినిమా క్లీన్ ఫ్యామిలీ ఎంటర్‌టైన్‌గా రూపొందించాను. మీరంతా చూసి మీ రెస్పాన్స్ తెలియజేస్తానని ఆశిస్తున్నాను. నిర్మాత డా. రమేష్‌తేజావత్ మాట్లాడుతూ, నేను ఆంధ్రా నుంచి ముంబై వెళ్లి చాలా కాలమవుతోంది. అక్కడ బిజినెస్ నడుపుతుంటాను. నాకు సినిమాలంటే ఫ్యాషన్. బిజినెస్‌లో బాగా రాణిస్తున్నా ఒక మంచి తెలుగు సినిమా నిర్మించాలనే కోరిక మనసులో ఉండేది. ఆ కోరిక పురుషోత్తముడు సినిమాతో తీరింది. సినిమా నిర్మించడం అంటే ఏదో డబ్బులు ఖర్చు పెట్టేయడం కాకుండా కథా కథనాలు, ఆర్టిస్టుల ఎంపిక, మంచి మ్యూజిక్, సాహిత్యం, టెక్నీషియన్స్‌ను సెలెక్ట్ చేసుకోవడం ఇలాంటి వన్నీ జాగ్రత్తగా, క్వాలిటీగా చేశాం. మేము పోస్ట్ ప్రొడక్షన్ కోసమే 6 నెలల సమయం వెచ్చించామంటే సినిమా క్వాలిటీ కోసం మేము తీసుకున్న జాగ్రత్త ఎంతో అర్థం చేసుకోవచ్చు.



'పురుషోత్తముడు' రిలీజైన కొద్ది రోజుల్లోనే మాకొత్త మూవీ ప్రకటిస్తాం. నైజాంలో మా మూవీని మైత్రీ మూవీ డిస్ట్రిబ్యూటర్స్, ఏపీలో ఉషాపిక్చర్స్ వాళ్లు రిలీజ్ చేస్తున్నారు. తమిళనాడు, కర్ణాటక,ఒడిశా సహా ఓవర్సీస్‌లోనూ మా 'పురుషోత్తముడు' సినిమా రిలీజ్ అవుతోంది. మేము గర్వంగా చెప్పుకునే సినిమా 'పురుషోత్తముడు' అవుతుంది. ఈ నెల 26వ తేదీన మీరంతా సినిమా చూసి ఆదరిస్తారని కోరుకుంటున్నామని అన్నారు.

# 'డీమాంటీ కాలనీ2' ట్రైలర్ విడుదల

బ్లాక్ బస్టర్ హారర్ థ్రిల్లర్ డీమాంటీ కాలనీకి సీక్వెల్‌గా రూపొందిన సినిమా డీమాంటీకాలనీ2. ఈ సినిమాలో అరుల్ నిధి, ప్రియ భవానీ శంకర్ జంటగా నటిస్తున్నారు. అన్ని జాస్కెలైనెన్, సెరింగ్ దోర్జీ, అరుణ్ పాండియన్ ఇతర కీలక పాత్రల్లో కనిపించనున్నారు. ఈచిత్రాన్ని రాజ్ వర్మ ఎంటర్ టైన్మెంట్, శ్రీ బాలాజీఫిలింస్ సంయుక్తంగా తెలుగులో విడుదల చేస్తున్న ఈ చిత్ర ట్రైలర్‌ను ప్రముఖ దర్శకుడు రామ్ గోపాల్ శర్మ సోషల్ మీడియాద్వారా రిలీజ్‌చేశారు. ట్రైలర్ ఇంట్రెస్టింగ్‌గా ఉందన్న ఆర్జీవీ చిత్ర బృందానికి ఆల్ ది బెస్ట్ చెప్పారు. చేస్తున్నారు. దర్శకుడు అజయ్ ఆర్ జ్ఞానముత్తు రూపొందించిన డీమాంటీ కాలనీ2 సినిమా ఆగస్టులో ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. డీమాంటీ కాలనీ2 ట్రైలర్ ఎలా ఉందో చూస్తే డీమాంటీ ఇంట్లో అనూహ్యమైన ఘటనలు జరుగుతుంటాయి. ఆ ఇంట్లో నుంచి బయటకు వచ్చిన చైన్ తిరిగి ఆ ఇంటికే ఎలాగోలా చేరుతుంటుంది. ఈ ఇంట్లో ఏం జరుగుతుందో తెలుసుకునేందుకు వెళ్లినవారు చనిపోతుంటారు. ఓ సందర్భంలో ప్రధాన పాత్రదారులంతా ఆ ఇంట్లోకి వెళ్తారు. వారికి అక్కడ నమ్మలేని, భయంకర ఘటనలు ఎదురవుతాయి. డీమాంటీ ఇంట్లో ఉన్న ఆ శక్తి ఏంటి, దాని నుంచి ఎలా ప్రాణాలు కాపాడుకున్నారు అనేది ట్రైలర్‌లో గూస్ బంప్స్ తెప్పించేలా చూపించారు దర్శకుడు అజయ్ ఆర్ జ్ఞానముత్తు. నటీనటులు: అరుల్ నిధి, ప్రియ భవానీ శంకర్, అన్ని జాస్కెలై నెన్, సెరింగ్ దోర్జీ, అరుణ్ పాండియన్, ముత్తు కుమార్, మీనాక్షి గోవింద్ రాజన్, సర్జనో ఖాలిద్, అర్చన రవిచంద్రన్. మ్యూజిక్: సామ్ సిఎస్, సినిమాటోగ్రఫీ: హరీశ్ కన్నన్, ఎడిటర్: కుమరేష్.డి, పిఆర్ఒ: జీఎస్‌కె మీడియా, ప్రొడ్యూసర్స్: విజయసుబ్రహ్మణ్యన్, ఆర్.సి.రాజ్ కుమార్, కో ప్రొడ్యూసర్స్: బి.సురేష్ రెడ్డి, బి.మానస రెడ్డి, రచన దర్శకత్వం: అజయ్ ఆర్ జ్ఞానముత్తు.



# 'రేవు' ఆడియో ఈవెంట్

వంశీ రామ్ పెండ్యాల అజయ్, స్వాతి భీమిరెడ్డి, ఏపూరి హరి ప్రధాన పాత్రల్లో నటిస్తున్న సినిమా రేవు. ఈ చిత్రాన్ని సంహిత ఎంటర్‌టైన్ మెంట్స్ బ్యానర్, పారుపల్లి ప్రొడోన్స్ పై నిర్మాత డా. మురళీ గింజుపల్లి, నవీన్ పారుపల్లి సంయుక్తంగా నిర్మిస్తున్నారు. నిర్మాణ సూపర్ విజన్ జర్నలిస్ట్ ప్రభు, ఎగ్జిక్యూటివ్ నిర్మాతగా సీనియర్ ఫిలిం జర్నలిస్ట్ పర్వతనేని రాంబాబు వ్యవహరిస్తున్నారు. హరినాత్ పులి ఈ చిత్రానికి దర్శకత్వం వహించారు. అన్ని కార్యక్రమాలు పూర్తి చేసుకున్న రేవు సినిమా ఆగస్టు రెండో వారంలో గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు రెడీ అవుతోంది. గీత రచయిత చంద్రబోస్, రామజోగయ్య శాస్త్రి, సుద్దాల అశోక్‌తేజ, అనంత్ శ్రీరామ్,కాసర్ల శ్యామ్ అతిథులుగా ఈ రోజు హైదరాబాద్‌లో రేవు సినిమా ఆడియో రిలీజ్‌ను ఈవెంట్‌ను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో..గీత రచయిత చంద్రబోస్ మాట్లాడుతూ, రేవు సినిమా ఆడియో ఫంక్షన్‌కు మా ప్రభు అన్న పిలిస్తే వచ్చాను. రేవు సినిమాకు పాటలు రాసిన ఇమ్రాన్ శాస్త్రి ఎంతో వైవిధ్యంగా ఉందో అతను రాసిన పాటలు అంతే వైవిధ్యంగా ఉన్నాయి. అన్ని ఎమోషన్స్‌తో పాటలు రాశారు. సంగీతం బాగుంటుంది. రేవు సినిమా నవ్యత, నాణ్యత కనిపించాయి. సినిమా మంచి విజయం సాధించాలని కోరుకుంటున్నాను. గీత రచయిత రామజోగయ్యశాస్త్రి మాట్లాడుతూ, రేవు పాట విన్నాక ఒక ఉద్విగతకు లోనయ్యాను.రేవు సినిమా బాక్సాఫీసు వద్ద రేవు పెట్టాలని కోరుకుంటున్నా. ఈ సినిమాకు సారథ్యం వహిస్తున్న ప్రభు,పర్వతనేని రాంబుకి, ఇతర టీమ్ మెంబర్స్‌కి ఆల్‌ది బెస్ట్ అన్నారు. గీత రచయిత అనంత శ్రీరామ్ మాట్లాడుతూ, రేవు సినిమా పాటలు బాగున్నాయి. ఈ సినిమా కరుణ, రౌద్రం వంటి అనేక భావోద్వేగాలున్న పాటు రాయడం అభిందనీయం. జాన్ సంగీతం బాగుంది. రేవు సినిమా ఘనవిజయాన్ని సాధించాలి కోరుకుంటున్నాను. గీత రచయిత సుద్దాల అశోక్‌తేజ మాట్లాడుతూ, రేవు సినిమా చూస్తుంటే కొత్త నెత్తుటి సముద్రం చూస్తున్నట్లుంది. ఈ సినిమా మంచి విజయం సాధించాలి. మనం రేవు సినిమాకు సపోర్ట్ చేయాలి. ఇది స్ఫూర్తిగా కొత్త ప్రతిభావంతులు సినిమా చేసేందుకు ముందుకు రావాలని కోరుకుంటున్నానని అన్నారు. రేవు సినిమా నిర్మాణ పర్యవేక్షకులు ప్రభు మాట్లాడుతూ, నామీద అభిమానంతో ఆడియో రిలీజ్ ఫంక్షన్‌కు వచ్చిన మా చంద్రబోస్, సుద్దాల అశోక్‌తేజ, అనంత శ్రీరామ్, కాసర్లశ్యామ్, రామజోగయ్యశాస్త్రికు థ్యాంక్స్. మీ అందరి సపోర్ట్ రేవుసినిమాకు ఉండాలని కోరుకుంటున్నా అన్నారు. గీత రచయిత కాసర్ల శ్యామ్ మాట్లాడుతూ, రేవు సినిమా ఆడియో కార్యక్రమానికి రావడం సంతోషంగా వుంది. పాటలు హిట్టయినట్లే రేవు సినిమా టీమ్ పెద్ద విజయం సాధించాలని కోరుకుంటున్నాను. గీత రచయిత ఇమ్రాన్ శాస్త్రి మాట్లాడుతూ, మా సినిమా ఆడియో రిలీజ్ వేదికమీద ఉన్న గొప్ప రచయితలకు పాదాభివందనాలు. మీ అందరి ఆశీస్సులు మా సినిమాకు ఉండాలని కోరుకుంటున్నానని అన్నారు. ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్ పర్వతనేని రాంబాబు మాట్లాడుతూ, మా రేవు సినిమా ఆడియో విడుదలకు ప్రముఖ గీత రచయిత లందరికీ థ్యాంక్స్ చెబుతున్నా. రేవు సినిమా మూవీ మంచి సక్సెస్ కావాలని, ఈ



బ్యానర్‌లో మరిన్ని ప్రాజెక్ట్ చేయాలని కోరుకుంటున్నానని అన్నారు. దర్శకుడు పులి మాట్లాడుతూ, రేవు సినిమా మత్స్యకారుల జీవితాలను ప్రతిబింబేంచేలా రూపొందించాను. మా రేవు టీమ్ అందరి తరపున పెద్దలందరికీ కృతజ్ఞతలు చెబుతున్నా. రేవు సినిమా ప్రేక్షకులందరికీ నచ్చేలా ఉంటుంది. మీ సపోర్ట్ ఉంటుందని ఆశిస్తున్నాను. ఆర్టిస్టులు: వంశీరామ్ పెండ్యాల, అజయ్, స్వాతిభీమిరెడ్డి, ఏపూరి హరి, గురుతేజ్, సుమేష్ మాధవన్, హేమంత్ ఉద్భవ్, లీలా వెంకటేష్ కొమ్మూరి తదితరులు. సాంకేతిక నిపుణులు: డిఓపి - రేవంత్ సాగర్ నేపథ్య సంగీతం - వైశాఖ్ మురళీధరన్ పాట - జాన్ కె జోసెఫ్ ఎడిటర్- శివ శర్వాని కళ-భాషా సాహితనయం-ఇమ్రాన్ శాస్త్రి, నిర్మాణ పర్యవేక్షణ జర్నలిస్ట్ ప్రభు. ఎగ్జిక్యూటివ్ నిర్మాణ పర్వతనేని రాంబాబు.

## రాష్ట్ర వాల్మీకి యూత్ అధ్యక్షులు పరశురాంకు ఘనసన్మానం



గాలివీడు, జులై 25(ప్రభాతవార్త):
రాష్ట్ర వాల్మీకి యూత్ వింగ్ నూతన అధ్యక్షులుగా ఎంపికైన బండి వెంకటసాయి పరశురాంను అర్చన కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ మౌలాలి, రీడ్స్ సంస్థ అధ్యక్షులు శ్రీనివాసులు ఘనంగా సన్మానించారు. గురువారం ఆయన నివాసంలో కలిసిన వీరిరువురు దుశ్శాలువా పూలమాలలతో ఆయన్ను సత్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ భవిష్యత్తులో మరిన్ని శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చిన్న వయసులోనే పెద్ద బాధ్యతలు స్వీకరించిన పరశురాం వాల్మీకి, బోయల అభ్యున్నతి కోసం శక్తివంచన లేకుండా కృషి చేస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు బండి హరి తదితరులు పాల్గొన్నారు.

## అంటువ్యాధులు ప్రబలకుండా తగిన జాగ్రత్తలు తీసుకోండి

– డా.వినోద్‌కుమార్

రామాపురం, జులై 25, ప్రభాతవార్త:



ప్రస్తుత సీజన్‌లో అంటువ్యాధులు ప్రబలకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని వైద్యాధికారి డా.వినోద్‌కుమార్ అన్నారు. మండలంలోని హసనాపురం పంచాయతీ చీకటివాండ్లపల్లెలో గురువారం వైద్యశిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డా.వినోద్‌కుమార్ మాట్లాడుతూ జ్వరాలు ప్రబలి అనారోగ్య పరిస్థితుల్లో ఉన్న వారికి చికిత్సలు రక్త పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రస్తుత వర్షాకాలం సీజన్‌లో ఆరోగ్య విషయంలో జాగ్రత్తలు ఉండాలని కాచి చల్లార్చిన నీటిని తాగాలని అలాగే వేడి పదార్థాలు భుజించాలన్నారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకొని వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలన్నారు. గ్రామంలో సుమారు 40 మందికి పైగా వైద్య పరీక్షలు నిర్వహించగా అందులో 10 మంది జ్వరాల బారిన పడినట్లు ఆయన తెలిపారు. జ్వరం ఉన్న వారికి ఆరోగ్య పరీక్షలు నిర్వహించి వారికి మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది ఆశా వర్కర్లు, ప్రజలు పాల్గొన్నారు.

## పాఠశాలలకు వెళ్లాలంటే ముక్కు మూసుకోవాల్సిందే

రామాపురం, జులై 25, ప్రభాతవార్త:



మండలంలోని నీలకంఠరావుపేటతో పాటుగా గువ్వల చెరువు కల్పన చెరువు, బండపల్లె, కుమ్మరపల్లి, దూదేకులపల్లె, రాచపల్లి, చిట్లూరు, సరస్వతిపల్లె, తదితర గ్రామాల్లో పారిశుద్ధ్య, లోపం తీవ్రంగా ఉంది. గ్రామాల్లో మురికి నీటితో సహా చెత్త కుప్పలు వీధుల్లోనే దర్శనమిస్తున్నాయి. నీలకంఠరావుపేటలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తెలుగు, ఉర్దూ పాఠశాలలకు వెళ్లే విద్యార్థులు ముక్కు మూసుకొని వెళ్లాల్సిందే. వర్షాకాలం సీజన్ అయినందున ఆ చెత్త కుప్పలపై వర్షపు నీరు నిలవడంతో ఇటు తరగతి గదులతో పాటు బయట పాదాచారులు వెళ్లాలన్నా దుర్గంధం వెదజల్లుతోంది. సంబంధిత అధికారులు ఇప్పటికైనా పరిసరాలను పరిశుభ్రం చేయించాలని ఆ గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

## నేడు దర్గా స్వామీజీ 94వ జయంతి




రామాపురం, జులై 25, ప్రభాతవార్త:
మండలంలోని నీలకంఠరావుపేట సమీపాన గల శ్రీ దర్బారు సాయి నగరంలో వెలసిన శ్రీసద్గురు దర్గా స్వామీజీ 94వ జయంతి మహోత్సవాలు శుక్రవారం నిర్వహిస్తున్నట్లు దర్బార్ సాయి భక్తులు ప్రకటనలో తెలిపారు. భక్తులకు తీర్థ ప్రసాదాలు, అన్నదాన కార్యక్రమాలు ఉంటాయని స్వామి భక్తులు తెలిపారు. ఈ ఉత్సవాలలో భక్తులు పాల్గొని విజయవంతం చేయాలని వారు కోరారు.

## మహిళలు మహిళపై నీచంగా ప్రవర్తించడం తగదు

– జనసేన అధ్యక్షురాలు రెడ్డిరాణి

– బాధ్యులపై చర్యలు తీసుకుంటాం సీఐ తులసీరాం

రాయచోటి, జులై 25, ప్రభాతవార్త:



అన్నమయ్య జిల్లా రాజంపేట నియోజకవర్గం వీరబల్లి మండలం తాటిగుంటుపల్లె పంచాయతీకి చెందిన షికారు పాలెంలో జరిగిన సంఘటన చూస్తుంటే చాలా ఘోరమైన పరిస్థితి ఉందని మహిళలు మహిళ అని కూడా చూడకుండా అతినీచంగా చెట్టుకు కట్టేసి బట్టలు ఊడదీసి కొట్టడం, బ్లేడుతో ఒంటిపై గాయపరిచి ప్రవర్తించడం దుర్మార్గని జనసేన అధ్యక్షురాలు రెడ్డిరాణి అన్నారు. షికారుపాలెంకు చెందిన కొండమ్మ అనే బాధితురాలు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి నిందితులను అదుపులోకి తీసుకున్నామని ఈ సంఘటనలో మహిళపై దాడి చేసిన నిందితులపై కఠిన చర్యలు తీసుకుంటామని రూరల్ సీఐ తులసీరామ్ మీడియా సమావేశంలో తెలిపారు.

## టి.చదిపిరాళ్ల శివాలయం ఛైర్మన్, కమిటీ సభ్యుల ఎన్నిక

– పాల్గొన్న టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పుత్తా

కమలాపురం, జులై 25, ప్రభాతవార్త:



కమలాపురం మండలం చదిపిరాళ్లలోని అగస్తేశ్వర, వేణుగోపాల, మంచాలమ్మ ఆలయాల నూతన ఛైర్మన్‌గా కె.చంద్రశేఖర్‌రెడ్డిని అలాగే కమిటీ సభ్యులుగా మల్లెల నారాయణరెడ్డి, హనుమంతరెడ్డి, సుబ్బలక్షుమ్మ, నారాయణాచారి, ఓబయ్యలను ఎన్నుకున్నట్లు ఆలయ ఈవో జగన్‌మోహన్‌రెడ్డి తెలిపారు. గ్రామ ఇన్‌ఛార్జి లోమడ వాసుదేవరెడ్డి ఆధ్వర్యంలో కార్యక్రమం జరిగింది. టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు, కమలాపురం టీడీపీ ఇన్‌ఛార్జి పఉత్తా నరసింహారెడ్డి సమక్షంలో వారు ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## టెక్స్‌టైల్ మంత్రిని కలిసిన ఎమ్మెల్యే ఆది



జమ్మలమడుగు, జులై 25, ప్రభాతవార్త:
జమ్మలమడుగు ఎమ్మెల్యే చదిపిరాళ్ల ఆదినారాయణరెడ్డి, టీడీపీ ఇన్‌ఛార్జి భూపేష్ రెడ్డిలునియోజకవర్గ చేనేతలతో కలిసి అమరావతి సచివాలయంలో టెక్స్‌టైల్స్ మంత్రి సవితను మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం ఎమ్మెల్యే నియోజకవర్గ చేనేత కార్మికులు, చేనేత కుటుంబాలు ఎదుర్కొంటున్న సమస్యలపై చేనేతల అభివృద్ధికి కృషి చేయాలని మంత్రి దృష్టికి తీసుకెళ్లారు.

## ఏపీకి మోసపూరిత బడ్జెట్ కేటాయించిన కేంద్రం

జమ్మలమడుగు, జులై 25, ప్రభాతవార్త:
ఏపీకి మోసపూరిత బడ్జెట్‌ను కేంద్ర ప్రభుత్వం ప్రకటించిందని జమ్మలమడుగు సీపీఎం పార్టీ కార్యదర్శి ఏసుదాసు అన్నారు. గురువారం ఆయనతో పాటు సీపీఎం పార్టీ కమిటీ సభ్యులు దాసరి విజయ్ ఎన్జీవో హోంలో విలేకరుల సమావేశంలో ప్రసంగించారు. ఏపీకి వరల్డ్ బ్యాంక్ నుంచి రూ.15వేల కోట్లు అప్పు ఇప్పిస్తున్నామంటూ స్వయానా కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ అన్నారని కేంద్ర ప్రభుత్వానికి ప్రజలపైన ఏమాత్రం గౌరవం లేదన్నారు. కూటమి నుంచి ప్రభుత్వం బయటికి రావాలని నేడు కేంద్రంలో బీజేపీకి కారణం ఏపీ ప్రజల భిక్ష అని గుర్తు చేశారు. ఇప్పటికైనా అధికారపోం, ప్రతిపక్షం నాయకులు ఏపీకి విభజన చట్టాన్ని అమలు పరిచేలలా ప్రత్యేక హోదా కోరుతూ మీ పార్టీలకు ఓట్లు వేసి గెలిపించిన ఏపీ ప్రజల తరుపున ఏపీలో ఉన్న అన్ని రాజకీయ పార్టీలు ఏపీకి ప్రత్యేక బడ్జెట్ కేటాయించి విభజన హామీలను అమలుపరిచేంత వరకు అన్ని పార్టీల నాయకులు ముక్తకంఠంతో ఏకమై కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలన్నారు. ఇకనైనా ప్రజల కోసం పోరాటాలు చేసే పార్టీల వైపు ప్రజలు ఉండాలని వారు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో వినయ్‌కుమార్, బాషా, శీను, కరీముల్లా పాల్గొన్నారు.

## సీమ జిల్లాల్లో 14,063 ఎకరాల ప్రభుత్వ భూమి కబ్జా

– జిల్లా వారీగా న్యాయ విచారణ కమిషన్లు

– రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ మైనార్టీ ఉపాధ్యక్షుడు పఠాన్ మహమ్మద్ అలీఖాన్

కడప వైద్యవిభాగం, జులై 25, ప్రభాతవార్త:



ఏపీలో రాయలసీమ ప్రాంత జిల్లాల్లో వైఎస్ఆర్ ప్రభుత్వ హయాంలో 14063 ఎకరాల ప్రభుత్వ భూములు కబ్జాకు గురైనట్లు ఏపీ కాంగ్రెస్ కమిటీ మైనార్టీ విభాగం ఉపాధ్యక్షుడు పఠాన్ మహ్మద్ అలీ ఖాన్ ఆరోపించారు. కడప జిల్లా కాంగ్రెస్ పార్టీస్ట కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎన్నికల తరువాత ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందని తెలిపారు. వీలైనంత త్వరగా రాయలసీమ జిల్లాలోని భూ కబ్జాలకు గురైన భూమిని ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ పీఎం రహమతుల్లాఖాన్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేతలు చిన్న కుళాయప్ప, రఫీఖాన్ తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు చిత్తశుద్ధిగా సేవలందించడమే ధ్యేయంగా పని చేస్తా

– కృషి విజ్ఞాన కేంద్రం కోఆర్డినేటర్ మంజుల

కలికిరి, జులై 25, ప్రభాతవార్త:
రైతులకు చిత్తశుద్ధిగా సేవలందించడమే ధ్యేయంగా పనిచేస్తానని కలికిరి కృషివిజ్ఞాన కేంద్రం నూతనంగా కోఆర్డినేటర్‌గా బాధ్యతలు స్వీకరించిన మంజుల పేర్కొన్నారు. గురువారం కలికిరి కృషి విజ్ఞాన కేంద్రం కోఆర్డినేటర్‌గా డా.మంజుల బాధ్యతలు స్వీకరించారు. కలికిరి కృషి విజ్ఞాన కేంద్రం కోఆర్డినేటర్‌గా పని చేసిన పాండురంగను తిరుపతి వ్యవసాయ కళాశాల అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా బదిలీ చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఆయన స్థానంలో మంజుల బాధ్యతలు స్వీకరించారు. ఆమె ప్రస్తానం ప్రథమంగా అనంతపురం వ్యవసాయ పరిశోధనా స్థానం (ఎన్టిమాలజీ)లో 1998 నుంచి 2003 వరకు విధులు నిర్వహించారు. తదుపరి తిరుపతి వెంకటేశ్వర వ్యవసాయ కళాశాలలో 2013 నుంచి 2018 వరకు 2020 నుంచి 2024 వరకు అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా, ప్రొఫెసర్ హెడ్‌గా 19 సంవత్సరాలు విదులు నిర్వహించి ఎంతో మంది విద్యార్థులను ప్రయోజకులుగా తీర్చిదిద్దడం జరిగింది. 2018 నుంచి 2020 వరకు ఎన్జీ రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయంలో వివిధ విభాగాల్లో విధులు నిర్వహించడం తమకు దేవుడిచ్చిన ఓ వరంలా భావించడం జరిగిందన్నారు. కలికిరి కృషి విజ్ఞాన కేంద్రం కోఆర్డినేటర్‌గా తనను ప్రభుత్వం నియమించడం జరిగిందని రైతులకు తమ వంతుసహాయ సహకారాలు అందించి రైతుల అబివృద్ధికి కృషి చేస్తామన్నారు. రైతులకు ఏ సమస్యలు వచ్చినా నేరుగా తనను సంప్రదించాలని తెలిపారు. కొత్తగా బాధ్యతలు చేపట్టిన కృషి విజ్ఞాన కేంద్రం కోఆర్డినేటర్ డా.మంజులకు కృషివిజ్ఞాన కేంద్రం సిబ్బంది స్వాగతం పలికారు.

## మిషన్ శక్తి కార్యక్రమాలపై అవగాహన కార్యక్రమాలు

కలికిరి, జులై 25, ప్రభాతవార్త:



కలికిరి మండలంలోని రాజువారిపల్లి అంగన్‌వాడీ కేంద్రంలో గురువారం వాల్మీకిపురం ఐసీడీఎస్ ప్రాజెక్టు అధికారి భారతి ఆధ్వర్యంలో వంద రోజులు మిషన్ శక్తి కార్యక్రమాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ప్రభుత్వం స్త్రీ శిశు సంక్షేమ కార్యక్రమాలపై చేపడుతున్న వన్‌స్టాప్ సెంటర్ గురించి అదే విధంగా గృహ హింస, బాల్య వివాహాల నిరోధకాల గురించి, బాలికలను రక్షిద్దాం-బాలికలను చదివిద్దాం అనే కార్యక్రమాలపై తల్లులకు సీడీపీవో భారతి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ అరుంధతి, అంగన్‌వాడీ కార్యకర్తలు, తల్లులు తదితరులు పాల్గొన్నారు.

## నడింపల్లెలో మంచినీటి సమస్య పరిష్కారం

కలికిరి, జులై 25, ప్రభాతవార్త:



మండలంలోని మర్రికుంటపల్లె పంచాయతీ నడింపల్లె గ్రామంలో స్థానిక సర్పంచ్ ఎ.రెడ్డిరామ్, కార్యదర్శి గాయత్రి ఆర్‌డబ్ల్యుఎస్ అధికారుల పర్యవేక్షణలో గ్రామంలో మంచినీటి సమస్యలు పరిష్కరించడం జరిగింది. గ్రామంలో రక్షిత మంచినీటి బోరు మరమ్మతులకు గురి కావడంతో మోటారు మరమ్మతులు చేయించి గ్రామంలో మంచినీటి సమస్య పరిష్కరించారు. అదే విధంగా పంచాయతీలోని కొత్తహరిజనవాడ, నడింపల్లి గ్రామాల్లో కొత్తగా వీధిలైట్లను ఏర్పాటు చేసి సమస్యను పరిష్కరించడం జరిగింది.

## తుప్పు పడుతున్న వాహనాలు



తంబళ్లపల్లె, జులై 25, ప్రభాతవార్త:
తంబళ్లపల్లె మండల పరిషత్ కార్యాలయంలో గత ఐదేళ్లుగా పంచాయతీల పరిధిలో చెత్త తరలించే వాహనాలు తుప్పు పడుతున్నాయి. గత ఐదేళ్ల క్రితం నాటి టీడీపీ ప్రభుత్వ పాలనలో తంబళ్లపల్లె మండలంలోని పంచాయతీలకు చెత్త తరలించే బ్యాటరీ వాహనాలు, మూడు చక్రాల చెత్త సైకిళ్లు ఏర్పాటు జరిగింది. అప్పట్లో చెత్త తరలించడానికి ఈ వాహనాలు పంచాయతీలలో ఉపయోగకరంగా ఉండేవి. అయితే ప్రభుత్వం మారడంతో ఈ వాహనాలు మూలనపడ్డాయి. బ్యాటరీ వాహనాలు ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో రాత్రికి రాత్రే దుండగులు బ్యాటరీలు చోరీ చేయడంతో ఈ వాహనాలు ఉపయోగంలో లేక మూలన పడ్డాయి. ఇప్పటికైనా నూతన ప్రభుత్వం ఈ బ్యాటరీ చెత్త తరలించే వాహనాలతో పాటు మూడు చక్రాల సైకిళ్ల అందుబాటులోకి తెస్తే పంచాయతీలలో చెత్త తరలింపు సులువుగా ఉంటుందని ప్రజలు కోరుతున్నారు.

## స్కిల్ హబ్ శిక్షణతో ఉపాధి అవకాశాలు

తంబళ్లపల్లె, జులై 25, ప్రభాతవార్త:
తంబళ్లపల్లెలోని శ్రీ టీఎన వెంకట సుబ్బారెడ్డి మెమోరియల్ ప్రభుత్వ ఐటీఐలో స్కిల్ హబ్ శిక్షణ ద్వారా ఉపాధి అవకాశాలు పొందాలని ఐటీఐ వైస్ ప్రిన్సిపల్ నాగరాజు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుద్యోగ యువతీ, యువకులు ఉపాధి కల్పన కోసం ఏపీ రాష్ట్ర నైపుణ్య అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఐటీఐలో టైలరింగ్ కోర్సుపై మూడు మాసాల పాటు శిక్షణ ఇస్తామని ఆసక్తి కలిగిన 15 నుంచి 45 ఏళ్ల వయసు కలిగిన తంబళ్లపల్లె నియోజకవర్గంలోని యువత మహిళలు స్కిల్ మబ్ కోఆర్డినేటరు చౌడయ్య 9618655759 నంబరును సంప్రదించి రిజిస్ట్రేషన్ చేసుకోవాలని కోరారు.

## లారీ ఢీ కొని గేదె మృతి

దువ్వూరు, జూలై 25, ప్రభాతవార్త:
మండల పరిధిలోని గుడిపాడు గ్రామ సమీపంలో కడప-కర్నూల్ జాతీయ రహదారిపై గురువారం గుర్తుతెలియని వాహణం ఢీ కొని గేదె మృతి చెందింది. రాజుపాళెం మండలం వాసుదేవపురం గ్రామానికి చెందిన పీరయ్య అనే రైతుకు చెందిన గేదె జాతీయ రహదారిపై ఉండగా ఆళ్లగడ్డ నుండి మైదుకూరుకు పోవు గుర్తు తెలియని వాహణం ఢీ కొంది. దీంతో గేదె అక్కడికక్కడే మృతిచెందింది, మృతి చెందిన గేదె విలువ సుమారు 60వేలు ఉంటుందని బాధితుడు, రైతు తెలిపారు. సంఘటనా స్థలాన్ని దువ్వూరు పోలీసులు పరిశీలించారు.

## కానగూడూరులో బంగారు నగలు చోరి

దువ్వూరు, జూలై 25, ప్రభాతవార్త:
మండల పరిధిలోని కానగూడూరు గ్రామంలో గురువారం రాత్రి సురేంద్రకు చెందిన ఇంటిలో బంగారు నగలు చోరీకి గురైనట్లు ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ శ్రీనివాసులు తెలిపారు. సురేంద్ర హైదరాబాద్‌లో ఉద్యోగం చేస్తూ కానగూడురులో ఉన్న ఇంటిలో తల్లి వెంకటలక్షుమ్మ నివాసంఉంటుంది. ఇటీవల వెంకట లక్షుమ్మ కుమారుని వద్దకు వెల్లింది. గురువారం రాత్రి తాళాలు పగులగొట్టి ఉన్నాయని ఫోన్ ద్వారా తెలియడంతో వారు హైదరాబాద్ నుండి వచ్చి ఇంటిని పరిశీలించగా ఇంటిలోని సుమారు 40వేలు విలువ చేసే బంగారు వస్తువులు చోరికి గురైనట్లు తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

## ఆధార్‌సెంటర్ తనిఖీ



కురబలకోట, జులై 25 ప్రభాతవార్త :
కురబలకోట మండలం కురసానివారిపల్లె గ్రామ సచివాలయంలోని ఆధార్ సెంటర్‌ను డివిజనల్ డెవలప్‌మెంటు అధికారి లక్ష్మీపతి తనిఖీ చేయడం జరిగింది. ఈ ఆధార్‌సెంటర్‌ను వినియోగించుకోవాలని కోరారు. సచివాలయ సిబ్బంది ప్రజలకు ఇబ్బంది కలగకుండా అందుబాటులో ఉండాలని తెలిపారు. ఈసందర్భంగా సచివాలయ దస్త్రాలు తనిఖీ చేశారు. పారిశుద్ధ్య పనుల్లో నిర్లక్ష్యం వహించకూడదనీ తాగునీటిసరఫరా సక్రమంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ హరినారాయణ, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## గౌతమి మహిళా కళాశాలలో విద్యార్థినిలకు ఇండక్షన్ ప్రోగ్రాం




ప్రొద్దుటూరు, జూలై 25, ప్రభాతవార్త:
ప్రొద్దుటూరు మండల పరిధిలోని గౌతమి మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో మొదటి సంవత్సరం విద్యార్థినిలకు ఓరియంటేషన్ ప్రోగ్రాంలో భాగంగా ప్రముఖ విశ్వవిద్యాలయం ప్రెసిడెన్సీ యూనివర్సిటీ మరియు ప్రముఖ అంతర్జాతీయ కంపెనీ ఐబిఎం నుండి డాక్టర్ వి జోషి మనోహర్ బృందం అలాగే ఐబిఎం కంపెని నుండి అస్మియ ఆజమ్ ఇండక్షన్ ప్రోగ్రాంకు హాజరయ్యారని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.రామసుబ్బమ్మ తెలియజేవారు. ఈ కార్యక్రమంలో భాగంగా జోషి మాట్లాడుతూ ప్రస్తుతం ఉన్న సమాజంలో నూతన పరిజ్ఞానాన్ని అనుసంధానం చేసుకుంటూ ఉన్నత విద్య మరియు అత్యున్నత ఉపాధి అవకాశాలను ఎలాపెంపొందించుకోవాలని విద్యార్థినిలకు ఉపదేశించారు. అలాగే అస్నియ ఆజమ్ మాట్లాడుతూ ఆర్టిఫీషియల్ ఇంటలిజెన్సీ మరియు మిషన్ లెర్నింగ్ పరిజ్ఞానాన్ని అనుసంధా నించుకుంటూ ఉపాధి అవకాశాలను ఎలా సాధించాలని తెలియజేస్తూ దానికి సంబంధించిన సూచనలను మరియు మెలకువలను విద్యార్థినిలకు సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ బాబమ్మ, డైరెక్టర్లు నాగూరు, రవీంద్రారెడ్డి, కో-డైరెక్టర్ శూలూష, డిప్లొమా ప్రిన్సిపాల్ ప్రకాష్ రావు, వివిధ విభాగ అధిపతులు బాల సుబ్బన్న, జాబిర్ అలీ, విజయమ్మ, అధ్యాపక మరియు అధ్యాపకేతర బృందం పాల్గొన్నారు.

## ఈనెల 27, 28న ఉచిత వర్మకళ మెగా వైద్య శిబిరం

ప్రొద్దుటూరు అర్బన్, జూలై 25, ప్రభాతవార్త:



శ్రీ చౌడేశ్వరి దేవి తొగట వీర క్షత్రియ కళ్యాణ మండపం మరియు వరల్డ్ హెల్త్ డెవలప్‌మెంట్ అండ్ హ్యూమన్‌రైట్స్ ఫోరమ్ కర్ణాటక వారి సంయుక్త ఆధ్వర్యంలో ఈనెల 27, 28 తేదీలలో ఉచిత మెగా హెల్త్ క్యాంప్ నిర్వహిస్తున్నామని డాక్టర్ సాదిక్ బాష తెలిపారు. గురువారం స్థానిక ప్రెస్‌క్లబ్‌లో వారు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ 27,28 తేదీలలో ఉచిత మెగా హెల్త్ క్యాంప్ నిర్వహిస్తున్నామని, అతి పురాతనమైన అగస్త్య మహర్శి నుంచి సిద్ధించబడిన వర్మకళ చికిత్స, టిబెటియన్ బిందు చికిత్స, ఆక్యుప్రెషర్, ఆక్యుపంక్చర్, ఫూట్ రిఫ్లెక్సాలజి, కొరియన్ ఆక్యుపంక్చర్ వంటి 21చికిత్సా పద్ధతులలో ప్రసిద్ధి చెందిన బెంగుళూరు, హైదరాబాద్ నుంచి వచ్చే వైద్యులతో పట్టణంలో ఉచిత వైద్య శిబిరం శ్రీ చౌడేశ్వరిదేవి తొగటవీర క్షత్రియ కళ్యాణ మండపం వారి ఆధ్వర్యంలో ఉచిత చికిత్సా శిబిరంలో 2రోజులు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ శిబిరంలో తలనొప్పి, మైగ్రేన్(అర్ధ తలనొప్పి), మోకాళ్ల నొప్పి, నడుము నొప్పి, మెడనొప్పి, ఫ్రోజన్ శోల్డర్, సర్వైకల్‌స్పాండిలోసిస్, స్లిప్ డిస్క్, కిడ్నీ స్టోన్, సైనసైటిస్, పక్షవాతం, సయాటిక, అర్థరైటిస్(సంధివాతం), గ్యాస్ట్రిక్, అసిడిటి, మలబద్ధకం, వెంట్రుకల సమస్య, మహిళల అన్ని రకముల సమస్యలు, ఫైల్స్(మూల వ్యాధి), చర్మ వ్యాధులకు చికిత్స నిర్వహిస్తున్నామని వివరించారు. కావున ప్రొద్దుటూరు పరిసర ప్రాంతాల ప్రజలు ఈ సువర్ణావకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు. మరిన్ని వివరాలకు సాదిక్ బాష 98441 00198, సుభాన్ సాబ్ 94494 61244, 98456 97695 నెంబర్లకు సంప్రదించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు మధుసూధన్ రెడ్డి, బైసాని సత్యనారాయణ పాల్గొన్నారు.

## అనాధ వృద్ధుడికి మే ఐ హెల్ప్ యూ ఫౌండేషన్ ద్వారా అంత్యక్రియలు

ప్రొద్దుటూరు అర్బన్, జూలై 25, ప్రభాతవార్త:



స్థానిక గవర్నమెంట్ హాస్పిటల్ నందు గుర్తు తెలియని వృద్ధుడు(55) మరణించగా అంత్యక్రియలు చేయడానికి బంధువులు లేకపోవడంతో హాస్పిటల్ సిబ్బంది ఫోన్ ద్వారా మే ఐ హెల్ప్ యూ ఫౌండేషన్ ఫౌండర్ మోరె లక్ష్మన్ రావుని సంప్రదించగా వారు వెంటనే స్పందించి గురువారం హిందూ స్మశాన వాటికలో హిందూ సంప్రదాయం ప్రకారంగా అంతిమ సంస్కరణలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సీఈఓ మల్లికార్జున, ఫౌండేషన్ టౌన్ ప్రెసిడెంట్ సుబహాన్, శ్రీకాంత్, సుమన్ బాబు, చెన్నయ్య, నూకల వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్‌హెచ్ సిబ్బందికి బీసీజీ టీకాలు



పీలేరు, జూలై 25 ప్రభాతవార్తః
నియోజకవర్గంలోని వాల్మీకిపురంలో నేషనల్ హైవే అధారిటీ ఆఫ్ ఇండియా గ్రిల్ సంస్థ క్యాంప్ 24 గండబోయినపల్లె 45 కలికిరి జంగంపల్లె నందు గల శిబిరంలో ఉన్న సిబ్బందికి టి.బి. ముక్త్ భారత్ కార్యక్రమంలో భాగంగా గురువారం చింతపర్తి పీహెచ్‌సీ వైద్యులు డాక్టర్ శ్రీవిద్య ఆధ్వర్యంలో పెద్దల బీసీజీ టీకాలు రహదారి పనులు చేస్తున్న సిబ్బందికి మరియు గ్రిల్ కార్యాలయ సిబ్బందికి వేయడం జరిగింది. నిర్దేశించిన ప్రమాణాలు ఆరు వర్గాల వారికి టీకాలు వేయడం జరిగింది. 119 మందికి బీసీజీ టీకాలు వేసి ఆన్‌లైన్ చేయడం జరిగింది. ఈకార్యక్రమంలో చింతపర్తి పీహెచ్‌సీ వైద్యులు శ్రీవిద్య, హెల్త్ ఎడ్యుకేటర్ మహమ్మద్‌రఫీ, పర్యవేక్షకులు సుధాకర్, నాగిరెడ్డి, భూపతి, గ్రిల్‌సంస్థ అసిస్టెంట్ వైస్ ప్రెసిడెంట్ రవికుమార్, రామయ్య, సునీల్‌కుమార్, పాండురంగారావు, భగవాన్, నాగేంద్ర, ఏఎన్ఎమ్, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

## రాష్ట్ర రైతు సమ్మేళాలనాలను జయప్రదంచేయండి

వ్యవసాయ కార్మికసంఘం జిల్లా కార్యదర్శి క్రిష్ణప్ప

బి.కొత్తకోట, జులై 25 ప్రభాతవార్త :



వ్యవసాయం కార్పోరేట్ పరం కాకుండా రైతన్నను నిలపాలన్న రైతాంగ ఉద్యమాన్ని నిర్మించాలనే సంకల్పతంతో ఏపి రైతు సంఘం ఆధ్వర్యంలో ఈనెల 29,30,31వ తేదీల్లో మదనపల్లెలో జరిగే రాష్ట్రస్థాయి రైతు సమ్మేళాలను జయప్రదం చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి టి.క్రిష్ణప్ప పిలుపునిచ్చారు. గురువారం పెద్దతిప్పసముద్రం రోడ్డు నందు రైతు సమ్మేళనాలకు సంబంధించిన కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా టి.క్రిష్ణప్ప, మనోహర్‌రెడ్డిలు మాట్లాడుతూ రైతులు స్థితిగతులు రోజు రోజుకు దిగజారుతున్నాయని ఆవేదన చెందారు. వ్యవసాయ ఉత్పత్తుల ద్వారా దక్కాల్సిన న్యాయమైన వాటా దక్కడం లేదన్నారు. అన్నదాతలు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని తెలిపారు. కావున రాష్ట్ర రైతు సమ్మేళాలనాలను జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల నాయకులు అష్రఫ్‌అలీ, రఘునాథ్, నారాయణస్వామి, తంబయ్యశెట్టి, ఉత్తన్న, రామచంద్ర, రియాజ్, హబీబ్ తదితరులు పాల్గొన్నారు.

## డయల్‌యువర్ పీలేరు డీఎం కార్యక్రమంలో సమస్యల పరిష్కారంకు చర్యలు

పీలేరు, జూలై 25 ప్రభాతవార్తః



స్థానిక డిపో మేనేజరు కార్యాలయంలో డిపో మేనేజరు బండ్లకుమార్ అధ్వర్యంలో గురువారం నిర్వహించారు, చిన్నగొట్టిగల్లు ప్రయాణికులు నరేష్ మాట్లాడుతూ బెంగుళూరు ప్రయాణికులు పీలేరు నుంచి యలహంక కు బస్సు నడపమని కోరారు. గతంలో ఈసర్వీసు పీలేరు డిపో నుంచి యలహంకకు నడిపినారు, కానీ ఆదాయం లేక రద్దు చేయడమైంది. కలికిరి పట్టణవాసి పురుషోత్తంరెడ్డి అను అతను కలికిరి, కలకడ బస్టాండులలో కంట్రోలర్‌ను ఏర్పాటుచేయాలని కోరారు. త్వరలో నియమిస్తామని తెలిపారు. రవీంద్రారెడ్డి కలకడ బస్టాండులో మరుగుదొడ్లు లేనందు వల్ల ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. త్వరలో కలకడ బస్టాండు నందు మరుగుదొడ్ల నిర్మాణం చేపడుతామని డీఎం తెలిపారు. పీలేరు పట్టణం నుంచి బెంగుళూరుకు సూపర్‌లగ్జరీ సర్వీసు నడపవలెనని కిరణ్ కోరారు. సూపర్‌లగ్జరీ బస్సులు నడపడానికి పర్మిట్ కావాల్సి ఉంది , అలాగే సూపర్ లగ్జరీ బస్సులు కూడా అందుబాటులో లేవని తెలపడమైంది.


### సర్టిఫికేట్లు పోయినవి

మల్లెల వినోద్‌కుమార్, తండ్రి మల్లెల వెంకట రమణ, డోర్‌నెం.6/85, దిన్నేపాడు వడ్డేపల్లి (గ్రామము), లక్కిరెడ్డిపల్లి మండలం,-516 287, అన్నమయ్యజిల్లా లక్కిరెడ్డిపల్లె బస్టాండ్ నందు నా ఎస్ఎస్‌సి ఒరిజినల్ మార్క్‌లిస్ట్ పోయినది. దొరికినచో ఈ అడ్రస్‌కు పంపవలెను. సెల్ : 9951856995

### CHANGE OF NAME

Yeddula Siddaiah (old name) S/o Siddaiah D/no: 3/41 kuppagutaMadigapalli Yeramanenipalem(vi), Bhagampalli (Po), T.Sundupalli(m), Annamaiah (Dist) A.P., Now My Name has change Yeddula Anji(New Name) everybody has follows my new name Anji present

## బ్రహ్మంగారిమఠంలో ఆధ్యాత్మిక ప్రవచనాలు

: కవిసామ్రాట్ విశ్వనాథ్ పురస్కార గ్రహీత పాణ్యం దత్తశర్మ

బ్రహ్మంగారిమఠం, జూలై 25, ప్రభాతవార్త :

జగద్గురు శ్రీ మద్విరాట్ పోతులూరు వీరబ్రహ్మేంద్రస్వామి సన్నిధిలో 25వ తేది గురువారం నుంచి 31వ తేది బుధవారం వరకు ఏడు రోజుల పాటు కవిసామ్రాట్ విశ్వనాథ్ పురస్కార, ఎన్టీఆర్ స్మారక అవార్డు గ్రహీత, బెనారస్ హిందూ యూనివర్సిటి సిద్ధాంత గ్రంధ అవార్డుల గ్రహీత , వ్యక్తిత్వ వికాస నిపుణులు , విశ్రాంత ఉపకార్యదర్శి హైదరాబాదుకు చెందిన రీడర్ బ్రహ్మశ్రీ పాణ్యం దత్తశర్మ ద్వారా వారం రోజులపాటు వివిధ రకాల ఆధ్యాత్మిక చింతనతో కూడిన ప్రవచనాలను భక్తులకు అందిస్తారని దేవాదాయశాఖ పిట్‌పర్సన్ శంకర్ బాలాజీ తెలిపారు. స్థానికులతో పాటు వివిధ ప్రాంతాల నుంచి భక్తులు విచ్చేసి ఆధ్యాత్మిక మరియు ధార్మిక జ్ఞానం పొందగలరని ఆయన తెలిపారు.

## ప్రాథమిక ఆరోగ్యకేంద్రం తనిఖీ

బ్రహ్మంగారిమఠం, జూలై 25, ప్రభాతవార్త :

మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్యకేంద్రాన్ని గురువారం జిల్లా ట్రాన్స్‌పోర్టు టీం రమేష్‌రెడ్డి తనిఖీ చేయడం జరిగింది. గర్భవతులు, చిన్న పిల్లలకు అందుతున్న వివిద రకాల టీకా సేవలను, రికార్డులను, కంప్యూటర్ ఆన్‌లైన్‌ను పరిశీలించి గర్భవతులకు రక్తశతం ఎంత ఉన్నది పరీక్షించి తగు సూచనలు, సలహాలు ఇవ్వడం జరిగింది. గర్భవతులకు ప్రదానమంత్రి మాతృవందన యోజన పథకం ఎంతమందికి లబ్ది చేకూరిందనే సమాచారం వారు అడిగి తెలుసుకున్నారు. లబ్ది పొందని గర్భవతుల వివరాలో త్వరగా నమోదు చేయాలని ఆదేశించారు. అలాగే అంగన్‌వాడీ సెంటర్లను సందర్శించి వారికి అందుతున్న సేవలను తనిఖీ చేసి అలాగే పాఠశలను శుభ్రపరిచి కిశోర అనే బాలికకు ఐరన్ శతం పరీక్షించి పోషకాహారం గురించి తెలియజేయడం జరిగింది. ఈర్యాక్రమంలో డిప్యూటి డిఎంహెచ్‌ఓ డాక్టర్ మల్లేష్, డాక్టర్ సంపత్‌కుమార్, డిపీహెచ్‌ఎన్‌ఓ అరుణ, సీహెచ్‌ఓ సాంబశివారెడ్డి, ఎన్‌హెచ్‌ఎం నారాయణ, ఏఎస్‌ఓ జాకోబ్ , సూపర్ వైజర్లు పుష్పరాజు, రమణయ్య, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మొదటి సంవత్సరం ఇంజినీరింగ్ విద్యార్థుల కోసం ఓరియంటేషన్ కార్యక్రమం నిర్వహణ

రాయచోటి, జులై 25, ప్రభాతవార్త:



అన్నమయ్య జిల్లా కేంద్రం రాయచోటి శ్రీ సాయి ఇంజనీరింగ్ కళాశాలలో గురువారం మొదటి సంవత్సరం ఇంజినీరింగ్ విద్యార్థినీ విద్యార్థుల కోసం ఓరియంటేషన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అన్నమయ్య జిల్లా స్టెప్ విభాగపు సీఈవో శ్రీమతి సి.సాయిగ్రేస్ హాజరయ్యారు. ఈ సందర్భంగా హాజరైన విద్యార్థులనుద్దేశించి మాట్లాడుతూ ప్రతి విద్యార్థి క్రమశిక్షణ అంకిత భావంతో తరగతి గదిలోని పాఠాలను ప్రయోగశాలలో నిర్ధారించుకొని తరగతి పాఠ్యాంశాలపై పూర్తి అవగాహనతో అభ్యసించాలని లక్ష్యసాధనలో ఎదురయ్యే ఇబ్బందులను అధిగమించి ఉన్నత స్థానాన్ని చేరుకోవాలని సూచించారు. సోషల్ మీడియాకు బానిస కాకుండా అనుకున్న లక్ష్యాన్ని అధిగమించాలన్నారు. ఈ కార్యక్రమానికి విశిష్ట అతిథిగా హాజరైన ప్రముఖ కమ్యూనికేషన్ స్కిల్స్ ట్రైనర్ వై.భాస్కర్ వర్మ మాట్లాడుతూ విద్యార్థినీ విద్యార్థులు అకాడమిక్ అంశాలతో పాటు లైఫ్ స్కిల్స్, కమ్యూనికేషన్ స్కిల్స్ వంటి అంశాలపై పట్టు సాధించి కృషితో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని తెలిపారు. శ్రీ సాయి విద్యా సంస్థల అసిస్టెంట్ డైరెక్టర్ డా.ఎం.సుధాకర్‌రెడ్డి మాట్లాడుతూ ఇంజినీరింగ్ కోర్సు కోసం శ్రీ సాయి ఇంజినీరింగ్ కళాశాలను ఎంచుకున్న విద్యార్థులకు తల్లిదండ్రులకు కృతజ్ఞతలు తెలిపారు. తమ కళాశాల పూర్వ విద్యార్థులు ఉన్నత స్థానాల్లో ఉన్నారని కళాశాలలలో ఉన్న వసతులను వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాలలో విద్యార్థినీ విద్యార్థులు వివిధ సందర్భాల్లో సాధించిన అకాడమిక్ ప్రతిభా పాటవాలను సాంస్కృతిక ప్రదర్శనల చిత్రమాలికను ప్రదర్శించారు. ఈ ఓరియంటేషన్ కార్యక్రమంలో అతిథులను సన్మానించి జ్ఞాపికలను బహూకరించారు. ప్రిన్సిపల్ డా.బాలాజీ, వివిధ విభాగాధిపతులు, అధ్యాపకులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## గుర్తు తెలియని వ్యక్తి ఆత్మహత్య యత్నం

కడప క్రైం, జులై 25, ప్రభాతవార్త:



కడప ఆర్టీసీ బస్టాండులో బుధవారం అర్ధరాత్రి పురుగుల మందు సేవించి ఆత్మహత్య యత్నం చేసుకొన్నట్లు 108 ద్వారా రిమ్స్‌కు రాబడిన సమాచారంతో కడప రిమ్స్ ఎంఐసీఓలో చికిత్స పొందుతున్నాడు. ఇతని పరిస్థితి విషమంగా ఉందని డాక్టర్లు చెప్పారు. ఈ వ్యక్తికి సంబంధించిన వివరాలు తెలియ రాలేదు. ఆచూకీ తెలిసిన వారు చిన్నచౌకు పోలీసులను సంప్రదించాలిని పోలీసులు తెలిపారు. సీఐ నరసింహారెడ్డి 9121100520, ఎస్సై రఫీ 9121100521, ఎస్సై రవికుమార్ 9121100522 నంబర్లను సంప్రదించాలన్నారు.

## జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల తనిఖీ

కమలాపురం, జులై 25, ప్రభాతవార్త:



కమలాపురం జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలను గురువారం డీఈవో అనురాధ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 8, 10 తరగతి విద్యార్థులతో సమావేశం నిర్వహించి వారికి చదువు పట్ల అవగాహన, దిశా నిర్దేశం చేశారు. మధ్యాహ్న భోజనం తనిఖీ చేసి సంతృప్తి వ్యక్తం చేశారు. విద్యార్థులందరూ పరిశుభ్రత పాటించాలని సూచించారు. చదువుతో పాటు విద్యార్థుల యొక్క మనో వికాసం మరియు జనరల్ నాలెడ్జ్ పెంపొందించే దిశగా ఉపాధ్యాయులు కృషి చేయాలని సూచించారు.

## పశువులకు వ్యాధి నివారణ టీకాలు

జమ్మలమడుగు, జులై 25, ప్రభాతవార్త:



రానున్న ఆగస్టు 18 వరకు మండలంలో పశువులకు వ్యాధి నివారణ టీకాలు నిర్వహిస్తున్నట్లు పశు వైద్యాధికారిణి దస్తగిరమ్మ తెలిపారు. గురువారం మండల పరిధిలోని చలివెందుల, దేవగుడి, సుగుమంచిపల్లె గ్రామాల్లో ఉచిత ముద్ద చర్మవ్యాది నివారణ టీకాల కార్యక్రమం నిర్వహించారు. పశువుల్లో ముద్ద చర్మ వ్యాధి వ్యాప్తి చెందకుండా పోషకులు పశువుల పాకల శుభ్రత పాటించాలన్నారు. వ్యాధి సోకకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, సలహాలు, సూచనలు తెలిపారు. కార్యక్రమంలో పశువైద్య సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## త్రాగునీరు, పారిశుద్ధ్యంపై సమీక్ష




ఖాజీపేట, జూలై 25, ప్రభాతవార్త:

సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున గ్రామాల్లో పారిశుద్ధ్యం పనులపై నిర్లక్ష్యం వహించొద్దని జిల్లా పంచాయతీ అధికారి ప్రభాకర్ రెడ్డి పంచాయతీ కార్యదర్శులకు సూచించారు. మండల పరిషత్ కార్యాలయంలో గురువారం పంచాయతీ కార్యదర్శులు, అసిస్టెంట్లు, డిజిటల్ అసిస్టెంట్లతో సమీక్షా నిర్వహించారు. ఈ సంధర్భంగా డిపిఓ మాట్లాడుతూ పంచాయతీ కార్యదర్శులు ప్రజలకు అందుబాటులో ఉంటూ సమస్యలు పరిష్కరించాలని ఆదేశించారు. ముఖ్యంగా పారిశుద్ధ్య పనులను ఎప్పటికప్పుడూ చేపట్టడంతో పాటు తాగునీరు కలుషితం కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. మినరల్ వాటర్ ప్లాంట్స్ 15రోజులకు ఒక సారి క్లోరినేషన్ చేస్తూ ఉండాలని మండలంలోని కార్యదర్శులు అందరితో పీఆర్ ఒన్ యాప్, హౌస్ ట్యాక్స్ ప్యూరిఫికేషన్, ఓడిఎఫ్ ప్లస్ గ్రామాల యందు ఇంటింటి సర్వే వారం రోజులు పూర్తి చేయాలని కార్యదర్శులకు ఇంజనీరింగ్ అసిస్టెంట్లకు, డిజిటల్ అసిస్టెంట్లకు ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో డివిజనల్ పంచాయతీ అధికారి రమణారెడ్డి, ఎంపీడీఓ వెంకటరమణ, విస్తరణ అధికారి సుబ్బారెడ్డి, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ ఉమామహేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు.

## ద్విచక్ర వాహణాలు ఢీ ఇరువురికి తీవ్ర గాయాలు

ముద్దనూరు, జూలై 25, ప్రభాతవార్త:



ముద్దనూరు మండలంలోని తిమ్మాపురం గ్రామ సమీపంలో గురువారం సాయంత్రం ఎదురెదురుగా రెండు ద్విచక్ర వాహణాలు ఢీ కొనడంతో రోడ్డు ప్రమాదంలో ఇరువురికి తీవ్ర గాయాలు అయ్యాయి. తిరుపతికి చెందిన అశోక్ కుమార్ 25 సంవత్సరాలు యర్రగుంట్ల వైపు వెళుతుండగా, పులివెందుల వాసి శ్యాం సుందర్ రెడ్డి వయస్సు 35 సంవత్సరాలు ముద్దనూరు వైపు వస్తుండగా తిమ్మాపురం సమీపంలో రెండు వాహణాలు ఎదురెదురుగా వచ్చి ఢీ కొన్నాయి. స్థానికులు పోలీసులకు సమాచారం ఇవ్వగా హుటాహుటీన సీఐ దస్తగిరి ఘటనా స్థలానికి చేరుకొని క్షతగాత్రులను 108 వాహణం ద్వారా ప్రొద్దుటూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ ప్రమాదానికి గల కారణాన్ని దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

## అంటు వ్యాధుల పట్ల అప్రమత్తం అవసరం

రైల్వేకోడూరు,జులై 25,ప్రభాతవార్త:



రానున్న వర్షాకాల పరిస్థితుల్లో అంటు రోగాల పట్ల అప్రమత్తంగా ఉండాలని మండల యు ఒ పి ఆర్ డి సి హెచ్ నాగార్జున అన్నారు.గురువారం స్థానిక మండలంలోని ఎస్ ఉప్పరపల్లిలో సర్పంచ్ ఆనాల కవితా చంగల్ రెడ్డి ఆధ్వర్యంలో గ్రామ సభ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో అపరిశుభ్రంగా ఉన్న ప్రాంతాలను గుర్తించి బ్లీచింగ్ పౌడర్ ఫినాయిల్ తదితర క్రిమిసంహారక మందులను మురికి గుంతల్లోనూ.మురికి కాలువలలోను చల్లాలని ఆయన గ్రామస్తులకు సూచించారు.ముఖ్యంగా సీజన్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండి గ్రామీణ ప్రాంతాలలో దోమలను అరికట్టే విధంగా ప్రజలకు సూచించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో జడ్పిటిసి పాలెం కోట రత్నమ్మ పంచాయతీ సెక్రటరీ,డి డి ఓ రత్నరాజు హెల్త్ ఇన్స్పెక్టర్ శివ శంకర్ గౌడ్ గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఫ్యాక్షన్ జోలికి వెళ్తే కుటుంబాలు చిన్నాభిన్నం

తొండూరు, జులై 25, ప్రభాతవార్త ః



ఫ్యాక్షన్ జోలికి వెళ్లి ఘర్షణలకు దిగితే కుటుంబాలు చిన్నాభిన్నం అవుతాయని, ప్రతి ఒక్కరు ఘర్షణలకు దూరంగా ఉండాలని పులివెందుల డీఎస్పీ వినోద్‌కుమార్ అన్నారు. తొండూరు మండలంలోని భద్రంపల్లెలో గురువారం ఆయన పర్యవేక్షించారు. ఈ సందర్భంగా గ్రామస్థులను సమావేశపరిచి ఆయన మాట్లాడుతూ ఘర్షణలకు దిగి నేరచరిత్ర నమోదైతే ఆ ప్రభావం మీ పిల్లలపై కూడా పడుతుందని వివరించారు. ఏవైనా సమస్యలు ఎదురైతే సామరస్యంగా పరిష్కరించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీఐ బాలమద్దిలేటి, ఎస్సై లక్ష్మినారాయణ, సిబ్బంది పాల్గొన్నారు.

## ఫసల్ బీమా పాత పద్ధతిలో అమలు చేయాలి

వేంపల్లె, జులై 25, ప్రభాతవార్త ః



రైతులు సాగుచేస్తున్న తమ పంటలకు పీఎం ఫసల్ బీమా పథకాన్ని పాత పద్ధతిలోనే అమలు చేయాలని వైఎస్‌ఆర్‌సీపీ రైతు విభాగం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.మస్తాన్‌రెడ్డి కోరారు. గురువారం వేంపల్లెలో ఆయన విలేకర్లతో మాట్లాడారు. ఎన్నికల మేనిఫెస్టోలో ఎన్డీయే కూటమి ప్రభుత్వం వివిధ హామీలు ప్రకటించిందని, అందులో ఫసల్ బీమాను పాత పద్ధతిలో అమలు చేస్తామని, ఇన్సూరెన్సు ఏర్పాటు చేస్తామని చెప్పినట్లు వివరించారు. రైతులు బ్యాంకులో రెన్యువల్ చేసుకున్న వారికి ఫసల్ బీమా కింద జులై 31లోగా ప్రీమియం చెల్లించేవారన్నారు. ఆగస్టు 15వ తేదీలోపు వర్షాలు రాకపోతే పంట పెట్టకపోతే పీఎం ఫసల్ బీమా కింద రూ.8250 చొప్పున మంజూరు అవుతుండేదన్నారు. ఆ విధంగా తిరిగి పాత పద్ధతిలో అమలయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆయన ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు.

## పెద్దిరెడ్డి కబబ్జా చేసిన భూములను పేదలకు పంచుతాం

– టీడీపీ నాయకుల శపథం

తంబళ్లపల్లె, జులై 25, ప్రభాతవార్త:



తంబళ్లపల్లె నియోజకవర్గంలో పెద్దిరెడ్డి కుటుంబం కబ్జా చేసిన నిరుపేదల భూములను ప్రభుత్వ సహకారంతో తిరిగి వారికే పంపిణీ చేయడం జరుగుతుందని టీడీపీ నాయకులు ధీమాగా చెప్పారు. గురువారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన కార్యకర్తల సమావేశంలో వారు మాట్లాడుతూ గత ఐదేళ్ల వైకాపా పాలనలో పెద్దిరెడ్డి కుటుంబం పుంగనూరు, మదనపల్లి, తంబళ్లపల్లె నియోజకవర్గాలలో వవేలాది ఎకరాల నిరుపేదల భూములను అడ్డగోలుగా దోచుకున్నారని మొన్నటి మదనపల్లి సబ్ కలెక్టర్ కార్యాలయంలో రికార్డులు తగలబెట్టిన సంఘటనతో తేట తెలలమైందని చెప్పారు. పెద్దిరెడ్డి కుటుంబం చేసిన అవినీతి, అక్రమాలను ప్రతి గడపలో ప్రజలకు వివరించి బండారం బయట పెడతామని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల టీడీపీ అధ్యక్షుడు రెడ్డప్పరెడ్డి, సోమశేఖర్, పురుషోత్తం, నాగేంద్ర నాయుడు, మూలపల్లె శేఖర్, జయరామిరెడ్డి, గట్టుమీద శంకర్‌రెడ్డి, జగదీష్, రియల్టర్ సాంబశివారెడ్డి, మాజీ సర్పంచ్ శంకర్, మాజీ ఉపసర్పంచ్ రాజన్న, అల్లావుద్దీన్, సుధాకర్, రామ్మోహన్‌రెడ్డిలు పాల్గొన్నారు.

## ప్రభుత్వాసుపత్రిలో నిపా వైరస్‌కు ప్రత్యేక వార్డు

మదనపల్లెక్రైం, జులై 25 ప్రభాతవార్త :



ప్రభుత్వ సర్వజన వైద్యశాలలోని ఐపి విభాగంలో నిఫా వైరస్ బాధితుల కోసం 10పడకల ప్రత్యేక వార్డును ఏర్పాటు చేసినట్లు ఆర్ఎంఓ ప్రసాద్‌రాజు తెలిపారు. ఆర్ఎంఓ వార్డును ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆర్ఎంఓ మాట్లాడుతూ నిఫా తరహా వైరస్‌తో బాధపడుతుంటే ఆసుపత్రి వైద్యులను సంప్రదించాలన్నారు. అలాంటివారికి ప్రత్యేకంగా చికిత్స చేయడం జరుగుతుందన్నారు. ఈ వైరస్‌తో బాదపడేవారికి మైక్రోబయాలజీ, జనరల్ మెడిసిన్, పల్మనాలజీ, అనస్తిషియా, వైద్యులు అందుబాటులో ఉంటాయన్నారు. ఆయనవెంట వైద్యసిబ్బంది ఉన్నారు.

## సీజనల్ వ్యాధుల పట్ల అవగాహణ కల్పించాలి

దువ్వూరు, జూలై 25, ప్రభాతవార్త:

వర్షాకాలం మొదలైనందున గ్రామాలలో వివిధ రకాల సీజనల్ వ్యాధులు వచ్చే అవకాశం ఉందని వాటి పట్ల ప్రజలకు వైద్య సిబ్బంది అవగాహణ కల్పించాలని జిల్లా మలేరియా అధికారి డాక్టర్ మనోరమ అన్నారు. గురువారం స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేశారు. ఈ సంధర్భంగా ల్యాబరేటరీలో చేస్తున్న రక్తపరీక్షలను పరిశీలించారు. అనంతరం ఆరోగ్య కేంద్రం రికార్డులను, కాన్పుల గదిని తనిఖీ చేశారు. మండలంలో ఎక్కడైనా మలేరియా, డెంగ్యూ, విశజ్వరాలు వంటివి ఏమైనా ఉన్నాయా ఇటివల పాజిటివ్ కేసులు నమోదయ్యాయా అని ఆరా తీశారు. అనంతరం వైద్య సిబ్బందికి వివిధ సూచనలు, సలహాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో వైద్యులు శంకర్ రెడ్డి, సురేష్ బాబు, బయన్న, రాజగోపాల్, సువర్ణలు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పథకంలో అక్రమాలను వెలికి తీయాలి

లక్కిరెడ్డిపల్లె,జులై 25,ప్రభాతవార్త:



లక్కిరెడ్డిపల్లె మండలంలో గత 10 సంవత్సరాలుగా ఉపాధి హామి పథకంలో ఫీల్డు అసిస్టెంట్లు అక్రమాలకు పాల్పడ్డారు.ఈ అక్రమాలను జిల్లా ఉన్నత అధికారులు వెలికతీయాలని ఏపీ ఐఐసి జోనల్ మాజి చైర్మన్ యర్రగుడి చంద్రశేఖర్ రెడ్డి పేర్కొన్నారు.గురువారం ఏపిడిఓ వెంకటరామిరెడ్డి దృష్టికి తీసుకెళ్లగా ఎంపిడిఓ ఏమాత్రం పట్టించుకోవడం లేదని ఈ విషయంపై జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తామని ఆయన విలేకర్లతో మాట్లాడారు.10 సంవత్సరాలు కాంగ్రెస్ వైసీపీ ప్రభుత్వంలో గ్రామ ఫీల్డు అసిస్టెంటు ఇష్టాను సారంగా ఉఫాధి పనుల్లో అక్రమాలు చేసి కోట్ల రూపాయలు సంపాదించారని వీటిపై పూర్తి స్థాయిలో విచారణ జరపాలని ఆయన డిమాండ్ చేశారు.లక్కిరెడ్డిపల్లె యగ్రుడి కోనంపేట గ్రామాలలో చాల అక్రమాలకు పాల్పడ్డారని అంతేకాకుండా ప్రతి కూలీ నుంచి వారినికి 300 రూపాయలు వసూలు చేసి కులీల కడుపుల కొట్టారని ఉపాధి హావపథకం జిల్లా అధికారులు పూర్తి స్థాయిలో దరియాప్తు .రిపి అక్రమాలకు పాల్పడిన ఫీల్డు అసిస్టెంట్ల పై చర్యలు తీసుకొని డబ్బులు వసూలు చేయాలని అయన అధికారులను కోరారు.లక్కిరెడ్డిపల్లె గ్రామ పరిధిలో కోట్ల రూపాయలు వసూలు నిర్వహించారు.అని ఎక్కడెక్కడ వసూలు చేశారు.అధికారులు వెలికి తీయాలన్నారు.లక్కిరెడ్డిపల్లె మండలంలో జరిగిన ఉపాధి హామీ పనులు అక్రమాలపై విచారణ చేపట్టాలని ఆయన అధికారులను కోరారు.ఈ కార్యక్రమంలో మండల టిడిపి నాయకులు రజాక్,పీరయ్య,వెంకటరమణ,రవిశంకర్,నాగబుషణం తదితరులు పాల్గొన్నారు.

## మట్టి విగ్రహాల వినియోగంపై దృష్టి సారించాలి

తొండూరు, జులై 25, ప్రభాతవార్త ః



ప్రజలు మట్టి విగ్రహాల వినియోగంపై దృష్టి సారించాలని తొండూరు ఎస్సై లక్ష్మినారాయణ అన్నారు. తొండూరు పోలీసుస్టేషన్‌లో గురువారం ఆయన విలేకర్లతో మాట్లాడారు. ప్లాస్టర్ ఆఫ్ పారిస్‌తో తయారు చేసే వినాయక విగ్రహాలను ఉపయోగించి వాటిని నీటిలో నిమజ్జనం చేయడం వలన వాటి నుండి వెలువడే రసాయనాలతో నీరంతా కలుషితం అవుతుందన్నారు. అంతేకాకుండా నీటిలో నివసించే జలచరాలు కూడా చనిపోతున్నాయన్నారు. పర్యావరణ పరిరక్షణను దృష్టిలో పెట్టుకుని మట్టితో చేసిన విగ్రహాలను మాత్రమే వాడాలని తెలిపారు.

## రక్తదానం చేసేందుకు ప్రతి ఒక్కరు ముందుకు రావాలి

వేంపల్లె, జులై 25, ప్రభాతవార్త ః



18ఏళ్లు పైబడిన ప్రతి ఒక్కరు రక్తదానం చేసేందుకు ముందుకు రావాలని వేంపల్లె ఎంపీడీవో దివిజ సంపతి అన్నారు. గురువారం వేంపల్లె పాలిటెక్నిక్ కళాశాలలో యువగంగా రూరల్ ఎన్విరాన్‌మెంటల్ సొసైటి ఆధ్వర్యంలో రక్తదాన వారోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలోని వివిధ స్వచ్ఛంద సేవా సంస్థలు, నెహ్రూ యువకేంద్రం సంయుక్త ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. సుమారు 35మంది విద్యార్థులు రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

## జనసైనికులు సభ్యత్వం పొంది ప్రయోజనాలు పొందండి

ప్రొద్దుటూరు అర్బన్, జూలై 25, ప్రభాతవార్త:



జనసేన సభ్యత్వం సభ్యుల జీవితానికి భరోసా అని ప్రొద్దుటూరు జనసైనికులు తెలిపారు. గురువారం స్థానిక ప్రెస్‌క్లబ్‌లో వారు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ 4వ విడత క్రియాశీలక సభ్యత్వ నమోదు కార్యక్రమం ఈ నెల 18వ తేది నుంచి మొదలై 28కి ముగుస్తుందని, కావున ప్రొద్దుటూరు నియోజకవర్గ ప్రజలు, జనసైనికులు, వీర మహిళలు మరియు సభ్యత్వం పొందడం లేదా రెన్యువల్ చేసుకోవడం వలన ప్రమాద భీమాతో కూడిన క్రియాశీలక సభ్యత్వ నమోదు చేసుకొని ప్రయోజనాలు పొందాలని వివరించారు. ఆసక్తి గల వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఇది పార్టీ సభ్యత్వము మాత్రమే కాదని, ప్రమాద భీమా, జీవిత బీమాతో కూడిన భద్రమైన భవితవ్యం, భరోసా అని వివరించారు. సభ్యత్వం పొందవలసిన వారు 92900 00527, 83096 50163, 63031 55699 నెంబర్లకు సంప్రదించాలని కోరారు. కార్యక్రమంలో ప్రొద్దుటూరు జనసైనికులు జిలాని బాష, రామాజి ప్రసాద్, విజయ్‌కుమార్, సుదీర్, విజయ్‌కుమార్, చౌసెన్ వల్లి పాల్గొన్నారు.

## తంబళ్లపల్లె తహసీల్దారు కార్యాలయంపై పోలీసుల నిఘా

తంబళ్లపల్లె, జులై 25, ప్రభాతవార్త:

మదనపల్లి సబ్ కలెక్టర్ కార్యాలయంలో గత ఆదివారం రెవెన్యూ రికార్డుల దగ్ధంపై ముందస్తుగా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు తంబళ్లపల్లె తహసీల్దారు కార్యాలయంపై పోలీసు వర్గాలు నిఘా పెంచాయి. గురువారం ములకలచెరువు సీఐ మధు, తంబళ్లపల్లె ఎస్సై శివకుమార్‌లు తమ సిబ్బందితో తహసీల్దారు కార్యాలయం పర్యవేక్షించారు. రికార్డుల గది విషయంలో అప్రమత్తంగా ఉండాలని రాత్రి పూట ఎలాంటి సమస్యలు వచ్చినా మీ ఉన్నతాధికారులతో పాటు మా దృష్టికి తీసుకురావాలని వారికి సూచనలు చేశారు.

## పాలిసెట్ రాయక పొయిన డిప్లమో కోర్సులకు ప్రవేశం

మైదుకూరు జులై 25, ప్రభాతవార్త :

10వ తరగతి ఉత్తీర్ణులై పాలిసెట్-24 రాయని వారు కూడా జులై 31వ తేదిన స్పాట్ అడ్మిషన్స్ ద్వారా నేరుగా మైదుకూరు ప్రభుత్వ పాలిటెక్నిక్‌లో డిప్లమో కోర్సులకు ప్రవేశం కల్పించబడుతుందని కళాశాల ప్రిన్సిపల్ పి.గురుమూర్తి రెడ్డి తెలిపారు.నైతిక విలవలతో కూడిన అత్యుత్తమ భోధనకు నిలయం మైదుకూరు ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల అని ప్రిన్సిపల్ పి.గురుమూర్తి రెడ్డి పత్రిక ప్రకటనలో తెలియజేశారు.అందుకు ఉదాహరణగా కళాశాల ప్రారంభించిన మొదటి బ్యాచ్ లోనే కంప్యూటర్ ఇంజనీరింగ్ అండ్ ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్ బ్రాంచ్ విద్యార్థి అనంతసేన 96శాతం సాధించడమేనని గుర్తు చేశారు.ప్రస్తుత విద్యా సంవత్సరంలో కంప్యూటర్ అండ్ ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్,ఎలక్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్, సివిల్,మెకానికల్,కెమికల్ ఇంజనీరింగ్ బ్రాంచీలకు అనుమతి ఉందని తెలిపారు.అనుభవజ్ఞులైన భోధన సిబ్బందితో పాటు హాస్టల్ సౌకర్యం కల్పించబడుతుందని తెలియపరిచారు.ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో చేరితే డిప్లమా పూర్తి అయిన విద్యార్థులకు ఉద్యోగ కల్పనకు తోడ్పడుతామని,అలాగే బీటెక్‌లో చేరుటకు, ఈసెట్ ప్రవేశ పరీక్షకు ఉచిత కోచింగ్ కూడా ఇస్తామని తెలిపారు.మైదుకూరు ప్రభుత్వ పాలిటెక్నిక్‌లో చేరి విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు బంగారు బాట వేసుకొవలసినదిగా కోరారు.

'వార్త' కు వార్షికోత్సవ శుభాకాంక్షలు
'వార్త' జాతీయ దినపత్రిక వార్షికోత్సవ శుభ సందర్భంగా యాజమాన్యానికి, సిబ్బందికి, పత్రికా విలేకర్లకు మా హృదయపూర్వక శుభాకాంక్షలు
బి.మునెయ్య
ఇంటిగ్రేటెడ్ హాస్టల్ వార్డెన్
విజయమ్మ, వార్డెన్
ఎస్.సి-1 గర్ల్స్ హాస్టల్
వెంకటేశ్వరమ్మ, వార్డెన్
ఎస్.సి-2 గర్ల్స్ హాస్టల్
బాలుడు, వార్డెన్
ఎస్.సి.-1 బాలుర హాస్టల్

ఆర్.ఓ.సి.నెం.1394/E1/2020 తేది: 25.07.2024

### మదనపల్లె పురపాలక సంఘము

### ఈ-ప్రొక్యూర్మెంట్ టెండరు నోటీసు

మదనపల్లె పురపాలక సంఘము నందు క్రింద తెలిపిన పనులకు గాను ఈ-ప్రొక్యూర్మెంటు ద్వారా టెండర్లు ఆహ్వానించడమైనది.

| వ. నెం | Funds | Tender ID Nos | పనుల సంఖ్య | పని అంచనాల మొత్తము (ECV) |
|---|---|---|---|---|
| 1 | Gen.funds | 744783, 744791, 744793 | 3 | 7.91 లక్షలు |

పై పనులకు సంబంధించిన పూర్తి వివరముల కొరకు వారి e Procurment market place నందు చూడవలెను మరియు ఆఫీసు పనివేళలలందు సంబంధిత అధికారులను సంప్రదించగలరు.

బిడ్ డాక్యుమెంటు డౌన్ లోడ్ చేసుకొనుటకు మొదలు తేది : 26.07.2024: 11.00 AM

బిడ్ డాక్యుమెంటు డౌన్ లోడ్ చేసుకొనుటకు చివర తేది : 09.08.2024: 11.00 PM

బిడ్ డాక్యుమెంటు స్వీకరించుటకు చివర తేది : 09.08.2024: 11.15 AM

షరతులు: ఏ కారణము తెలుపకుండా టెండరును పాక్షికముగా కాని, పూర్తిగా కాని రద్దు పరచుటకు/ నిరాకరించుటకు కమీషనరు వారికి పూర్తి అధికారములు కలవు.

కమీషనరు
మదనపల్లె పురపాలక సంఘము.